ప్రజాశక్తి
మంగళవారం 4 ఫిబ్రవరి 2025
8 పేజీలు
గుంటూరు
పల్నాడు

కూటమి చేతికి స్టాండింగ్ కమిటీ

- ఆరు స్థానాల్లోనూ విజయం
- వైసిపి శిబిరంలోని కార్పొరేటర్లూ క్రాస్ ఓటింగ్
- ప్రలోభాలకు గురి చేశారు : వైసిపి
- అభివృద్ధి చూసి ఓటేశారు : టిడిపి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీని కూటమి కైవసం చేసుకుంది. సోమవారం జరిగిన ఎన్నికల్లో ఆరు స్థానాలకుగాను అన్నింటిలో కూటమి అభ్యర్థులు పైచేయి సాధించారు. ఐదుగురు టిడిపి అభ్యర్థులు, ఒకరు జనసేన అభ్యర్థి గెలుపొందారు. టిడిపిలో చేరిన వైసిపి కార్పొరేటర్లే కాకుండా, పోలింగ్ వరకూ వైసిపిలో శిబిరంలో ఉన్న వారిలో కొందరు కూటమికి ఓటు వేయటం గమనార్హం.

కొన్ని రోజులుగా స్టాండింగ్ కమిటీ ఎన్నికలపై తీవ్ర ఉత్కంఠ నెలకొన్నది. గత మూడు నాలుగు రోజులుగా ఇరు పక్షాలు వారి మద్దతు దారులతో హైదరాబాద్‌లో క్యాంప్‌లు ఏర్పాటు చేశారు. పోలింగ్ సమయానికి ప్రత్యేక బస్సుల్లో జిఎంసి ప్రధాన కార్యాలయంలోని పోలింగ్ కేంద్రానికి చేరుకొని ఓటు వేశారు. మొత్తం 56 ఓట్లు పోల్ అవగా ఒక ఓటు తిరస్కరణకు గురైంది. జిఎంసి కౌన్సిల్‌లో మొత్తం 57 స్థానాలకుగాను కార్పొరేటర్ కృష్ణారెడ్డి మృతి చెందగా మిగిలిన 56 మంది ఉన్నారు. అందులో 45 వైసిపి, 9 టిడిపి, ఇద్దరు జనసేన కార్పొరేటర్లు ఉన్నారు. అయితే సార్వత్రిక ఎన్నికలకు ముందు, ఆ తర్వాత 18 మంది వైసిపి కార్పొరేటర్లు టిడిపిలో చేరారు. మొత్తం 56 స్థానాల్లో మ్యాజిక్ ఫిగర్ 28 కాగా కూటమికి 29 మంది మద్దతు లభించింది. దీంతో స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో కూటమి విజయం సాధించింది. వైసిపి శిబిరంలో ఉన్న 27 మంది కార్పొరేటర్లలోనూ కొందరు పోలింగ్‌లో క్రాస్ ఓటింగ్ వేసినట్లు స్పష్టమవుతోంది.

గెలుపొందిన వారికి ధృవీకరణ పత్రాలు ఇస్తున్న కమిషనర్, అడిషనల్ కమిషనర్

పోలింగ్ కేంద్రం వద్దకు వచ్చిన వైసిపి కార్పొరేటర్లు

కూటమి అభ్యర్థుల గెలుపు..

పోలింగ్ అనంతరం ఎన్నికల అధికారి, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు ఫలితాలు ప్రకటించారు. వారిలో టిడిపి

2లో

ఎప్పుడైనా అవిశ్వాసం?

- గుంటూరు మేయర్ పదవిపై కూటమి చూపు
- కౌన్సిల్‌లో మెజార్టీ కోల్పోయిన వైసిపి
- స్టాండింగ్ కమిటీ ఎన్నికల విజయంతో టిడిపిలో జోష్

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి



గుంటూరు నగరపాలక సంస్థ కౌన్సిల్‌లో వైసిపి ఆధిపత్యానికి గండి పడింది. మొత్తం 56 మంది కార్పొరేటర్లు ఉండగా 34 మంది టిడిపి కూటమికి మద్దతు పలికారు. దీంతో మేయర్ కావటి మనోహర్ నాయుడు ఆధ్వర్యంలోని వైసిపి కౌన్సిల్‌కు ముప్పు ఏర్పడింది. మెజార్టీ కార్పొరేటర్లు విశ్వాసాన్ని కోల్పోయిన వైసిపి ఆత్మ రక్షణలో పడింది. గుంటూరు నగరపాలక సంస్థపై టిడిపి పూర్తిస్థాయిలో పట్టు సాధించడంతో మార్చి 18వ తేదీ తర్వాత ఎప్పుడైనా మేయర్‌పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టడానికి టిడిపి కూటమి నాయకులు సన్నాహాలు చేసుకుంటున్నారు.

కార్పొరేషన్ రాజకీయ వ్యవహారాల్లో స్టాండింగ్ కమిటీ ఎన్నికలు కీలకంగా మారాయి. స్టాండింగ్ కమిటీ ఎన్నికలలో ఆరు స్థానాలకు సోమవారం ఎన్నికలు జరగ్గా ఆరు స్థానాలను టిడిపి, జనసేన గెలుపొందాయి. వైసిపికి గరిష్టంగా 24 ఓట్లు రాగా టిడిపికి గరిష్ఠంగా 34 ఓట్లు రావడం కలకలం రేపింది. వైసిపి సభ్యులు కొంత మంది క్రాస్ ఓటింగ్ వల్ల టిడిపికి 34ఓట్లు రావడానికి అవకాశం ఏర్పడింది. వాస్తవంగా టిడిపికి 32 మంది, 24 మంది ఉన్నట్లు తాజా బలబలాలను బట్టి తెలుస్తోంది. టిడిపి తరపున కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు గళ్లా మాధవి, నజీర్ అహ్మద్, బి.రామాంజనేయులు వ్యూహాత్మకంగా పనిచేశారు. వారం రోజుల్లో 12 కార్పొరేటర్లను వైసిపి నుంచి టిడిపిలోకి వచ్చేలా వ్యూహరచన చేశారు. స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత కార్పొరేషన్‌లో పూర్తిస్థాయిలో టిడిపి కూటమి పట్టు సాధించినట్లయింది.

గత నాలుగేళ్ల కాలంలో టిడిపి సభ్యులకు మాట్లాడే

2లో

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

ఆగ్జలరీ పోలింగ్ కేంద్రాలపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ప్రతిపాదించిన ఆగ్జలరీ పోలింగ్ కేంద్రాలను రాజకీయ పార్టీలు పరిశించి, ఖరారు చేస్తే జాబితాను ప్రధాన ఎన్నికల అధికారికి పంపిస్తామని రిటర్నింగ్ అధికారి అయిన జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి కోరారు. ఈ అంశంపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్‌లో సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో ఇప్పటికే 118 పోలింగ్ కేంద్రాలున్నాయని వాటిలో వెయ్యి ఓట్లకు పైగా పోలింగ్ స్టేషన్లకు అదనంగా వేరొక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయటానికి 39 పోలింగ్ కేంద్రాలను ప్రతిపాదించామని చెప్పారు. ప్రతిపాదించిన పోలింగ్ కేంద్రాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏఆర్ఓలతో చర్చించి, 8 ఆగ్జలరీ పోలింగ్ కేంద్రాలను తగ్గించామని తెలిపారు. దీని ప్రకారం జిల్లాలో మొత్తం 149 పోలింగ్ స్టేషన్ల జాబితాను సిఈఓకు పంపించడానికి ఏఆర్ఓలు వెంటనే ప్రతిపాదనలు పంపాలన్నారు. మిగిలిన ఏలూరు, కృష్ణ, ఎన్‌టిఆర్ బాపట్ల, పల్నాడు జిల్లాలో ఆగ్జలరీ పోలింగ్ కేంద్రాల వివరాలు అందిన తర్వాత నియోజకవర్గానికి సంబంధించి మొత్తం పోలింగ్ కేంద్రాలను ప్రకటిస్తామని చెప్పారు. ఇప్పటి వరకూ నమోదైన ఓటర్లలో పురుషులు 2,06,225 మంది, మహిళలు 1,40,344 మంది, ట్రాన్స్ జెండర్స్ 45 మంది మొత్తం 3,46,614 మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారని

2లో

నోటిఫికేషన్‌ను నోటీసు బోర్డులో ప్రదర్శిస్తున్న డిఆర్ఒ ఇతర అధికారులు

మెయిన్ ఎడిషన్

కృష్ణా-గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

అప్పుడు నామినేషన్ పత్రాలనే చించేశారుగా..

- వైసిపి కౌన్సిలర్లును అడ్డుకున్న టిడిపి నాయకులు
- పిడుగురాళ్ల మున్సిపల్ వైస్‌చైర్మన్-2 ఎన్నిక నేటికి వాయిదా

8 లో

అధికారులకు విన్నవించేందుకు వచ్చిన యనమదల రాజీవ్‌నగర్ కాలనీవాసులు

బడి మూసివేతకు పన్నాగం.. వద్దని విన్నపం..

ఎంపిడిఒ, ఎంఇఒలకు యనమదల రాజీవ్‌నగర్ కాలనీ వాసుల వినతి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

వీలీనం పేరుతో తమ ప్రాంతంలోని పాఠశాల విద్యార్థులను మరో పాఠశాలకు పంపొద్దని తల్లిదండ్రులు కోరారు. ఈ మేరకు ఎంపిడిఒ, ఎంఇఒను సోమవారం కలిసి విన్నవించారు. మండలంలోని యనమదల రాజీవ్‌నగర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాల 3, 4, 5 తరగతుల విద్యార్థులను వచ్చే ఏడాది నుండి కిలోమీటరు దూరంలోని పాఠశాలలో విలీనం చేస్తున్నారని గ్రామస్తులకు తెలిసింది. దీంతో వారు అధికారులను సంప్రదించారు. తమ కాలనీ ఏర్పడిన నాటి నుండి పాఠశాల తమకు అందుబాటులో ఉందని, కూలినాలి చేసుకునే తాము పొద్దున్నే పిల్లల్ని రెడీ చేసి పనులకు వెళ్తే బడికి వారే వెళ్లేవారని చెప్పారు. ఇప్పుడు వీలనమంటూ చెబుతున్న పాఠశాలకు పంపించాల్సి వస్తే అది తమ ప్రాంతానికి కిలోమీటరు దూరంలో ఉంటుందని, ఆ మార్గంలో నిత్యం భారీ వాహనాలు తిరుగుతూ

2లో

ఎప్పుడైనా అవిశ్వాసం?

(మొదటి పేజీ తరువాయి)

అవకాశం ఇవ్వకపోవడంపై కూడా గుర్రుగా ఉన్న ఆ పార్టీ నాయకులు పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. అయితే కేవలం ఏడాది కాలానికి మేయర్ పదవి తీసుకునే విషయంలో టిడిపిలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. కానీ కొంతమంది కార్పొరేటర్లు కార్పొరేషన్‌లో టిడిపికి అవకాశాలు మెరుగ్గా ఉన్నప్పుడు ఏడాది కాలమైనా మేయర్ పదవిని ఎందుకు వదులుకోవాలి అనే తరహాలో పార్టీ సీనియర్ నాయకులను ఒప్పించి సెమీఫైనల్స్‌గా భావిస్తున్న స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో వ్యవహరించారు. కార్పొరేటర్లు వేములపల్లి శ్రీరాంప్రసాదు, స్మితా పద్మజ, వరప్రసాద్ తదితరులు ఎమ్మెల్యేలతో కలిసి వైసిపి కార్పొరేటర్లు టిడిపిలో టిడిపిలోకి వచ్చే విధంగా పావులు కదిపారు. టిడిపి తరపున మేయర్ స్థానాన్ని ఆశిస్తున్న వేములపల్లి శ్రీరాం ప్రసాదు మొత్తం వ్యవహారంలో కీలక భూమిక పోషించారు. ఐతే అధిష్టానం మేయర్ పదవికి ఎవర్ని ఎంపిక చేస్తుందోననే అంశంపై టిడిపిలో ఉత్కంఠ ఏర్పడింది. నాలుగేళ్ల క్రితం జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ అభ్యర్థిగా ప్రచారంలోకి వచ్చిన కోవెలమూడి రవీంద్ర కూడా తాజాగా మేయర్ పదవి తీసుకునే విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు.

ఆగ్జలరీ పోలింగ్ కేంద్రాలపై కలెక్టర్ సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. సమావేశంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజనాసింహా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, డిఆర్‌ఓ షేక్.ఖాజావలి, ఆర్డీఓ కె.శ్రీనివాసరావుతో, బిజెపి నుండి సిహెచ్.కుమారగౌడ్, సిపిఎం నుండి వై.కృష్ణకాంత్, టిడిపి నుండి కె.శివరామయ్య, జనసేన నుండి గాదె వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నుండి బి.సునీల్, ఆప్ నుండి డాక్టర్ టి.సేవాకుమార్, బిఎస్‌పి నుండి సిహెచ్.వాసు పాల్గొన్నారు.

బడి మూసివేతకు పన్నాగం.. వద్దని విన్నపం..

(మొదటి పేజీ తరువాయి)

ఉంటాయని, చెరువులు కూడా ఉన్నాయని, పిల్లలకు ప్రమాదాలు పొంచి ఉంటాయని ఆందోళన వెలిబుచ్చారు. తమ ప్రాంతంలోని పాఠశాలను వీలీనం చేయకుండా విద్యార్థులను అక్కడే కొనసాగించాలని తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ టి.మరియదాసు కోరారు. ఈ మేరకు ఎంపిడిఓ శివపార్వతి, ఎంఇఒ-1 రమాదేవికి వినతిపత్రాలు ఇచ్చారు. ఉన్నతాధికారులకు విషయం తెలియజేస్తామని అధికారులు బదులిచ్చారు.

ఇదిలా ఉండగా పాఠశాలలలో సగం మంది పిల్లలను విలీనం పేరుతో మరో పాఠశాలకు పంపిస్తే ఇప్పటికే ఉన్న పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సరిపడా విద్యార్థులు లేరని టీచర్ల సంఖ్యను కుదించే అవకాశం ఉంది. దీంతోపాటు ఏకంగా పాఠశాలనే మూసివేసే ప్రమాదం ఉందని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇదే కొంమంది తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు కాకుండా ప్రైవేటు పాఠశాలలకు పంపించే అవకాశమూ ఉందని, తద్వారా పేదలకు ఉచిత ప్రభుత్వ విద్యను ప్రభుత్వమే దూరం చేస్తుందనే విమర్శలు వస్తున్నాయి. మొత్తంగా పాఠశాలల మూసివేతకు ఇదొక పన్నాగమని అంటున్నారు.

ఎంపిడిఒ, ఎంఇఒతో మాట్లాడుతున్న పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్, విద్యార్థుల తల్లిదండ్రులు

కూటమి చేతికి స్టాండింగ్ కమిటీ

కూటమి అభ్యర్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యేలు

(మొదటి పేజీ తరువాయి)

కార్పొరేటర్లు 35వ డివిజన్ ఈరంటి వరప్రసాద్ 33 ఓట్లు, 10వ డివిజన్ షేక్.మీరావలి 32 ఓట్లు, 46వ డివిజన్ నూకవరపు బాలాజీ 31 ఓట్లు, 43వ డివిజన్ కొమ్మినేని కోటేశ్వరరావు 31 ఓట్లు, 51వ డివిజన్ ముప్పవరపు భారతి 30 ఓట్లు, జనసేన కార్పొరేటర్ 16వ డివిజన్ దాసరిలక్ష్మీ దుర్గ 32 ఓట్లు సాధించి గెలుపొందారు. వైసిపి నుండి పోటీ చేసిన 2వ డివిజన్ కార్పొరేటర్ మర్రి అంజలి 24 ఓట్లు, 33వ డివిజన్ కార్పొరేటర్ గోపి శ్రీనివాస్ 24 ఓట్లు, 34వ డివిజన్ కార్పొరేటర్ బూసి రాజలత 24 ఓట్లు, 53వ డివిజన్ కార్పొరేటర్ ధూపాటి వంశీబాబు 23 ఓట్లు, 5వ డివిజన్ కార్పొరేటర్ యాట్ల రవికుమార్ 23 ఓట్లు, 24వ డివిజన్ కార్పొరేటర్ అడకా పద్మావతి ఒక ఓటు సాధించారు. వైసిపి తరపున నామినేషన్ వేసిన ఆ తర్వాత అడకా పద్మావతి టిడిపిలో చేరిన విషయం తెలిసిందే. గెలుపొందిన అభ్యర్థులకు నగర కమిషనర్ పి.శ్రీనివాసులు, అదనపు కమిషనర్ ఓబులేసు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

జిఎంసి వద్ద ఉత్కంఠ..

పోలింగ్ సందర్భంగా జిఎంసి ప్రధాన కార్యాలయం వద్ద తీవ్ర ఉత్కంఠత నెలకొన్నది. ఇరు పార్టీల శ్రేణులు కార్పొరేషన్ ఎదుట మోహరించాయి. పోలింగ్ సందర్భంగా పోలీసులు 144 సెక్షన్ అమలు చేశారు. పలుసార్లు పోలింగ్ కేంద్రంలోకి వెళ్లే ప్రయత్నం చేసిన ఇరు పార్టీల కార్యకర్తలను పోలీసులు బలవంతగా దూరంగా పంపించారు. ఓటు వేసేందుకు వచ్చిన కార్పొరేటర్లను పోలింగ్ సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించారు. టిడిపి ఎమ్మెల్యేలు గల్లా మాదవి, నసీర్ అహ్మద్, బి.రామాంజనేయులు పోలింగ్ కేంద్రం వద్దకు వచ్చి, వారి కార్పొరేటర్లతో మాట్లాడారు. కార్పొరేటర్లు ఓటు వేసే వరకూ పోలింగ్ కేంద్రం వద్ద ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గల్లా మాధవి, నసీర్ మాట్లాడుతూ మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అభివృద్ధిని చూసి కార్పొరేటర్లు తమకు మద్దతు ఇచ్చారని, ప్రలోభాలేమీ లేవని అన్నారు. గత వైసిపి పాలనలో నగర అభివృద్ధిని పూర్తిగా నీరుగార్చారని, దీంతో కార్పొరేటర్లు తమను గెలిపించిన ప్రజలకు మంచి చేయాలని టిడిపిలో చేరారని అన్నారు. కాగా వైసిపి కార్పొరేటర్లతో వచ్చిన మేయర్ కావటి మనోహర్‌నాయుడు, డిప్యూటీ మేయర్ వజ్రబాబు మాట్లాడుతూ తమ కార్పొరేటర్లను ప్రలోభాలకు గురి చేసి, సంతలో పశువుల్లాగా కొనుగోలు చేశారని ఆరోపించారు. ప్రజలు అన్ని విషయాలనూ గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

మేత కోసం వలసబాట పట్టిన గోవులు

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

ఈ ఏడాది కరువు అప్పుడే ప్రారంభమైంది. ఈ ఏడాది వర్షాలు అధికంగా కురిసినా, శీతాకాలంలో ఎండలు తీవ్రంగా కాయటంతో పశుగ్రాసం కొరత ఏర్పడింది. దాంతో మెట్ట ప్రాంతమైన వెల్దుర్తి మండలంలో పశుగ్రాసం కొరత ఏర్పడింది. మేత కోసం పశువులు వలస బాట పట్టాయి. వెల్దుర్తి మండలం అచ్చమ్మకుంట తండా, కొత్తపుల్లారెడ్డి గూడెం తదితర గ్రామాల్లో వేల సంఖ్యలో పశు సంపద వున్నది. దాని పై ఆధారపడి జీవించే కుటుంబాలు కూడా అధిక సంఖ్యలోనే ఉన్నాయి. ఇక్కడ ఆవులకు కూడ అరక కట్టి వ్యవసాయం చేస్తూంటారు. మండలంలో ఎప్పుడు మార్చి నెలలో ప్రారంభమయ్యే కరువు, ఈ ఏడాది ఫిబ్రవరిలో మొదట్లోనే ప్రారంభమైందని చెప్పచ్చు. మండలంలో పశుగ్రాసం కొరత తీవ్రం అవటం, దీనికి తోడు తాగునీరు సమస్య కూడా తోడవటంతో పశువులకు ఆహారం, నీరు దొరకటం కష్టమౌవుతుంది. చేసేదిఏమీ లేక రైతులు తమ పశువుల మేత కోసం ఇతర ప్రాంతాలకు వలస కట్టారు. మేత లభ్యమయ్యే డెల్టా ప్రాంతానికి తమ వేలాది గోవులను ఆదివారం వెల్దుర్తి మండలం నుండి మాచర్ల మీదుగా తోలుకు పోతున్నారు. జూన్ నెలలో తొలకరి వర్షాలు కురిసే వరకు 4 నెలలకు పైగా వలసలోనే ఉంటామని రైతులు తెలిపారు. పశుగ్రాసం ఉండే ప్రాంతాల్లో మేపుకుంటూ చీరాల వరకు వెళతామని, జూన్ నెలాఖారికి తిరిగి వస్తామని కస్యానాయక్ తెలిపారు. తన సొంతానికి 46 గోవులు ఉండగా గ్రామంలోని మిగితా రైతులవి ఉన్నాయని, మేపినందుకు కొంత నగదు ఇస్తారని తెలిపారు. నాలుగు నెలలు పాటు పోలాల్లోనే రాత్రి సమయాల్లో గడపాల్సి వస్తుందని, పాములు, తేళ్ల ప్రమాదం పొంచి వుంటుందని తెలిపారు. గతంలో పాము కాటు వలన గోవులు చనిపోయిన సంఘటణలు ఉన్నాయని తెలిపారు. గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది పశుగ్రాసం లభ్యత తక్కువుగా ఉందని తెలిపారు. ప్రతి సంవత్సరం మూడు నెలలు వలస పోవాల్సి వస్తుందని, ఈ ఏడాది మరో నెల అదనంగా పోవాల్సి వస్తుందని తప్పా వలసలు నిరోదానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమీ లేవని పశు పోషకులు అంటున్నారు. ఈ ప్రాంతలోని వరికిపూడిసెల ఎత్తిపోతల పథకం పూర్తి అయితే కొంత వరకు పశుగ్రాసం, తాగునీటి సమస్య తీరుతుందని రైతులు చెబుతున్నారు.

విజయవాడ - హైదరాబాద్ మధ్య నవ భారత్ రైళ్లు

ప్రజాశక్తి -కృష్ణాప్రతినిధి : విజయవాడ - హైదరాబాద్ మధ్య నవభారత్ రైళ్లు నడపాలని నిర్ణయించినట్లు రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ తెలిపారు. ఢిల్లీలో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కొత్త రాజధాని అమరావతికి ఒక ప్రాజెక్టు మంజూరు చేశామన్నారు. రైల్వే మంత్రి మీడియా సమావేశాన్ని డిఆర్‌ఎంలు వర్చువల్‌గా వీక్షించారు. ఈ సందర్భంగా విజయవాడ డిఆర్‌ఎం నరేంద్ర ఆనందరావు పాటిల్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో 73 స్టేషన్లను అభివద్ధి చేస్తున్నామన్నారు. గత ఏడాది అక్టోబర్ 24న కేంద్ర మంత్రివర్గం ఎపి రాష్ట్ర రాజధాని ప్రాజెక్టుకు అనుమతి ఇచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లా ఎర్రుబాలెం నుండి గుంటూరు జిల్లా నంబూరు వరకు రాజధాని అమరావతి లైన్‌ను వచ్చే నాలుగేళ్లలో పూర్తి చేస్తామని చెప్పారు. ఈ రైల్వే లైనుకు సంబంధించిన భూ సమీకరణను త్వరగా పూర్తి చేయాలని సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారని తెలిపారు. విజయవాడను అడ్వాన్స్‌డ్ స్టేషన్‌గా అభివద్ధి చేస్తామని పేర్కొన్నారు. విజయవాడ డివిజన్ స్థూల ఆదాయం 3.62 శాతం పెరిగిందని వెల్లడించారు. ఈ ఏడాది రూ.5వేల కోట్లకుపైగా స్థూల ఆదాయం సంపాదిస్తామని వెల్లడించారు. విజయవాడ రైల్వేస్టేషన్ ఆదాయం రూ.500 కోట్లు దాటిందన్నారు. రాజమండ్రి స్టేషన్ పున:నిర్మాణాన్ని త్వరలో ప్రారంభించి పూర్తి చేస్తామన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో నెల్లూరు స్టేషన్ అభివద్ధి పూర్తవుతుందన్నారు. ఎపిలో ఎనిమిది వందే భారత్ రైళ్లు ఉన్నాయని, కొత్తగా 200 వందే భారత్ రైళ్లు రాబోతున్నాయని వెల్లడించారు. నమోభారత్ రైళ్లు దగ్గర స్టేషన్ల మధ్య తిరుగుతాయని చెప్పారు. అమత్ భారత్ రైళ్ల ద్వారా సామాన్యులకు ఆర్థిక వెసులుబాటు ఇవ్వడానికి నిర్ణయించామని తెలిపారు. వందే స్లీపర్ రైళ్ల టెస్టింగ్ జరుగుతోందన్నారు.

ఎన్నికల కోడ్ అమలుకు నోడల్ అధికారులు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : శాసనమండలి పట్టభద్రుల నియోజవర్గానికి (ఎంఎల్‌సి) ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల కమిషన్ సూచనల మేరకు జిల్లాలో ఎన్నికల కోడ్ అమలు చేసేందుకు నోడల్ అధికారులను నియమిస్తూ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియను సక్రమంగా, పకడ్బంధీగా, సజావుగా నిర్వహించేందుకు, ప్రవర్తన నియమావళిని కట్టుధిట్టంగా అమలు చేసేందుకు ఆదేశాలను జారీ చేశారు. ఎంసిసి అమలుకు జిల్లా స్థాయి నోడల్ అధికారిగా జెడ్‌పి సిఈఓ సిహెచ్. కన్నమ్మ నాయుడు నియమితులయ్యారు. ఆయన జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలును పర్యవేక్షిస్తారు. ఫిర్యాదులను స్వీకరించి చర్యలు చేపడతారు. ఎంపిడిఓల ద్వారా మండల స్థాయిలో మోడల్ కోడ్‌ను అమలు చేస్తారు. నగరపాలక సంస్థ, నగర పంచాయతీలలో ఆయా మున్సిపల్ కమిషనర్లు మోడల్ కోడ్ అమలు, పర్యవేక్షణకు నియమించారు. దీనిలో భాగంగా మచిలీపట్నంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్. వివిఎస్ బాపిరాజు, గుడివాడలో మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాసరావు, పెడనలో మున్సిపల్ కమిషనర్ ఎం. గోపాలరావు, తాడిగడపలో మున్సిపల్ కమిషనర్ పి. భవాని ప్రసాద్, ఉయ్యూరులో ఉయ్యూరు నగర పంచాయతీ కమిషనర్ పి.వెంకటేశ్వర్లు, నియమితులయ్యారు. జిల్లాలో ఎన్నికల కోడ్‌ను పటిష్టంగా అమలు చేసేందుకు, ప్రవర్తనా నియమావళిని పర్యవేక్షణకు నియమించిన అధికారులు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తేదీ నుండి ఎంసిసి ఉల్లంఘనపై నమోదయ్యే కేసులు, తీసుకున్న చర్యల నివేదికలను ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ అలాగే అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి దష్టికి తీసుకెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రజాశక్తి 3
మంగళవారం 4 ఫిబ్రవరి 2025

పెరుగుతున్న ప్రమాదాలు

నరసరావుపేట - చిలకలూరిపేట మధ్య గుంతల రోడ్లు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రెండు, మూడు రోజులకొక మారు నరసరావుపేట-చిలకలూరిపేట మధ్య ఉన్న కొండ్రుపాడు, కావురు గ్రామాల మధ్యనే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇక్కడ ప్రధానంగా సరిగ్గా ఒక్క వాహనం పోయో మార్గ ముండటం, రోడ్ల పక్క పెద్ద పెద్ద గుంతలుండటం ప్రధాన కారణం. నెలలో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుని పదుల సంఖ్యలో ప్రాణాలు పోతున్నా, పలువురు గాయపడుతున్నా ఈ రహదారిని వెడల్పు చేయాలనే ఆలోచన అధికారులకు రాక పోవటం దురదృష్టకరం. కనీసం రోడ్డుపక్క గుంతలనైనా పూడుద్దామనే ఆలోచన రాకపోవడం బాధాకరం. వారానికి రెండు, మూడుసార్లు ప్రమాదాలు చోటు చేసుకుని ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రధానంగా అదే రోడ్లో కొండ్రుపాడు వద్ద నుంచి కావూరి బ్రిడ్జి వరకు రోడ్డుపై గుంతలు ఉండడంతో ఒకేసారి రెండు భారీ వాహనాలు వెళ్లే పరిస్థితి లేదు. ఒకవేళ వెళ్లాల్సి వస్తే ఒక వాహనం రోడ్డు దిగాలి. రోడ్డు దిగిన వాహనం తిరిగి రోడ్డుపైకి రావాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తోంది. చీరాల నుంచి నరసరావుపేట పోతున్న కారు ఫార్కార్నర్ దాటి నా తరువాత రోడ్డు దిగి ఎక్కలేక అదుపు తప్పి ఎదురుగా చిలకలూరిపేట వస్తున్న ఆటోని ఆదివారం ఢీకొట్టగా ఆటో డ్రైవరు అటుకారు డ్రైవర్‌కు తీవ్రంగా గాయపడ్డారు. ఆటో కారు రెండు తీవ్రంగా దెబ్బతిన్నాయి. గతంలో ఇదే స్థలంలో కావూరుకు చెందిన భార్యభర్తలు భావన నిర్మాణ పనులు ముగించుకుని మోటారు సైకిల్‌పై తరిగి కావూరు వెళ్లే క్రమంలో ప్రమాదానికి గురై భర్త అక్కడిక్కక్కడే చనిపోగా భార్యకు కాలు విరిగింది. 8వ తరగతి చదువుతున్న వారి కుమారుడు కుటుంబ భారంమోయాల్సి వచ్చింది. సోమవారం అదే స్థలంలో మోటారు సైకిల్ రోడ్డు దిగే క్రమంలో జారి కిందపడి అక్కడిక్కడికే చనిపోయారు. ఇందుకు ప్రధానంగా రోడ్డు పక్కన గుంతలే కారణం. ఉన్నతాధికారులు స్పందించి ఇప్పటికైన కనీసం రోడ్డు ప్రక్కన గుంతలు పూడ్చి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

రోడ్డుపై ఏర్పడిన గుంత

రెండు వాహనాలు ఒకే సారి వెళ్లలేని పరిస్థితి

రోడ్డు దిగి ప్రయాణిస్తున్న ఆటో (ఫైల్)

రోడ్డు పక్కన ప్రమాదానికి గురైన వాహనం (ఫైల్)

వైసిపి జిల్లా తొలి కార్యవర్గ సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న అంబటి రాంబాబు

ప్రజాశక్తి - తెనాలిరూరల్

వైఎస్ఆర్సిపి పున్ణనిర్మాణానికి చేయి చేయి కలిపి పని చేయాల్సిన ఆవశ్యకత ప్రతిఒక్క కార్యకర్తపై ఉందని పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు అన్నారు. తెనాలి గౌతమ్ గ్రాండ్ హెూటల్ లో సోమవారం నిర్వహించిన వైఎ తొలి కార్యవర్గ సమావేశంలో ఆయన సభాధ్యక్షత వహించి మాట్లాడారు. తొలుత పలు పదవులకు ఎంపికైన తెనాలి, పొన్నూరు, మంగళగిరి, తాడికొండ, గుంటూరు ఈస్ట్, గుంటూరు వెస్ట్, ప్రత్తిపాడు నియోజక వర్గాల ఇంఛార్జీలు, కార్యవర్గ సభ్యులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. తెనాలి మాజి శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ ప్రతిపాదన మేరకు తెనాలిలో తొలి సమా వేశం ఏర్పరిచినట్లు రాంబాబు తెలియ జేసారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చక పోవడం శోచనీయ మన్నారు. కేవలం ఒక్క హామీని కొనసాగిస్తూ ప్రగల్భాలు పలుకుతున్న కూటమి ప్రభుత్వానికి జనసేన నేత పవన్ కళ్యాణ్ వత్తాసు పలక డం ప్రజలు గమని స్తున్నారని అన్నారు. ఎన్నికల ముందు ప్రక టించిన హామీలను నెరవేర్చడం కష్ట సాధ్య మని స్వయంగా నీతి ఆయోగ్ సమావేశంలో చంద్రబాబు ప్రకటిం చడం శోచనీయ మన్నా రు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా ప్రక టించిన హామీలను నెరవేర్చక పోవడంపై ప్రజలు విసుగుచెందు తున్నారని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త చెయ్యి చెయ్యి కలిపి పార్టీని పున్ణప్రతిష్టించాలని, జగన్మో హన్ రెడ్డిని తిరిగి ముఖ్య మంత్రి చేసుకోవడానికి నడుం బిగించాలని అన్నారు. పథకాలు అమలులో డెలివరీ మెకా నీజాన్ని వైఎస్ఆర్‌సిపి తూచా తప్పకుండా ఆచరించిందని తెనాలి మాజీ శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. పేదరికాన్ని నిర్మూలించిన పార్టీ కి పూర్వ వైభవం తేవాలని కార్యకర్తలకు సూచించారు. ఎమ్మెల్సి మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన నేతలు సమన్వయంతో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కషి చేయాలని సూచించారు. మంగళగిరి, ప్రత్తిపాడు, పొన్నూ రు, నియోజకవర్గ అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డి, బలసాని కిరణ్ కుమార్, అంబటి మురళి కష్ణ, తెనాలి మున్సిపల్ ఛైర్పర్సన్ తాడిబోయిన రాధిక పార్టీ కార్యకలా పాలను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం కార్యవర్గ సభ్యులు, సమన్వయ కర్తలతో కలసి పార్టీ విధివిధానాలు, తీర్మానాలు అలాగే ప్రతిపక్ష కూటమి ప్రకటించిన హామీలు వాటి అమలు, తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఈదులమూడి డేవిడ్ రాజ్, నిమ్మకాయల రాజు నారాయణ, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు గెడ్డటి సురేంద్ర, షేక్ మస్తాన్ వలి, జిల్లా కార్యదర్శిలు మొండితోక శ్రీను, చదలవాడ వేణు, మామిడి రామారావు, ఆనంద్, బి దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

8 కోట్లు ఉన్న చేనేతలకు కేంద్ర బడ్జెట్లో రూ.200 కోట్లా?

ప్రజాశక్తి - మంగళగిరి

దేశవ్యాప్తంగా 8 కోట్ల మంది జనాభా ఉన్న చేనేతకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కేవలం 200 కోట్ల రూపాయలు కేటాయించటం చాలా దుర్మార్గమని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు అన్నారు. మంగళగిరి పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సం ఘం రాష్ట్ర కార్యాలయంలో సోమవారం రాత్రి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నాగేశ్వరావు మాట్లా డు తూ దేశవ్యాప్తంగా చేనేత పరిశ్రమపై ప్రత్యక్షంగా, పరో క్షంగా ఆధారపడి 1.60 కోట్ల మంది జీవనం సాగి స్తుంటే కేవలం ముష్టిలాగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 200 కోట్ల రూపాయలు కేటాయించడం పై ఆయన తీవ్ర ఆగ్ర హం వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పునరా లోచించి చేనేతకు చేనేత పరిశ్రమకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో పిల్లలమర్రి నాగేశ్వరావు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం గుంటూ రు జిల్లా అధ్యక్షులు గజవల్లి వెంకట కృష్ణారావు, మంగళ గిరి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దొడ్డి ఈశ్వరరావు, సహాయ కార్యదర్శి గంజి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి - రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలోనే గోలివాగు సమీపంలో ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఆదివారం అర్ధరాత్రి ఢీకొన్న ఈ ఘటనలో రెంట చింతల చెందిన కర్ణాటక కిషోర్ బీహార్ రాష్ట్రానికి చెంది న సందీప్ శర్మ బికారి శర్మలు గాయపడ్డారు వీరిని వేర్వేరు ప్రాంతాలకు చెందిన ఆస్పత్రులకు చికిత్స చేయి స్తు న్నారు ఇంకా కేసు నమోదు కాలేదని పోలీసులు తెలిపారు.

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE, NARASARAOPET
HMOP No. 227/2022

Between:
Tamalapakula Kanaka Raju .... Petitioner
Vs
Tamalapakula @ Gundekar Renuka
..... Respondent

పై నెంబరు HMOP No. 227/2022 అను కేసులో పిటీషనర్ ఇందలి రెస్పాండెంట్‌పై విడాకులకు కేసు వేసినారు. సదరు HMOP No. 227/2022 చూపబడిన రెస్పాండెంట్‌కు ఎన్నిసార్లు బత్తా కట్టిననూ ఉండికూడా తీసుకోకుండా, ఉద్దేశ్య పూర్వకంగా తీసుకోలేదు. అందువలన శ్రీ కోర్టువారు ప్రత్యామ్నాయ సర్వీసు క్రింద పేపరు పబ్లికేషను ద్వారా పబ్లికేషన్ ఇవ్వమని శ్రీ కోర్టువారు ఆర్డరు ఇచ్చియున్నారు. శ్రీ కోర్టువారు ఆర్డరు ప్రకారం ఈ పబ్లికేషన్ ఇవ్వటం జరిగింది. ఇందులోని రెస్పాండెంట్‌కు ఆక్షేపణలు వున్నచో మీరు కాని, మీ తరఫు లాయరు గాని హాజరై ది. 7-2-2025 తేదీన మీ ఆక్షేపణలు ఉదయం 10-30 గం.లకు తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించ బడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదాతేది : 7-2-2025
ఉదయం గం.10-30 ని.లకు

ఇట్లు
సింధుకూరి శ్రీనివాసరావు,
సింధుకూరి అఖిల,
అడ్వకేట్స్, నరసరావుపేట.
సెల్ : 9440219852

NOTICE
IN THE COURT OF THE XIII ADDL.DIST.JUDGE::NARASARAO PET
M.V.O.P. NO.95/2022

Between:
Kuntigurla Vara Lakshmi and 4 Others
....Petitioners
And
Ansab Khan and 2 Others.... Respondents
To,
R-1: Ansab Khan,S/o. Aseena Kha, R/o. Door No. 133, Bhadoli Post, Khareda Tech-Malakhera, Bhadoli Alwar, Rajasthan State, (Driver of lorry bearing No. RJ 02 GB 3594)
R-2: Jamshed Khan,S/o. Sh. Joru Khan,R/o.68,Patpad KA BAS TEHRAM-GARH, ALWAR (Owner of the Lorry bearing No. RJ 02 GB 3594)

పై నెంబరు ఓ.పి.లోని పిటీషనర్లు యాక్సిడెంటుకు నష్టపరిహారం కొరుచూ దాఖలు చేసిన పిటీషనులో 1 & 2 రెస్పాండెంట్లు అయిన మీకు పైకోర్టు నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది.07-02-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30 ని.కు పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.
వాయిదా తేది:07-02-2025

బి.బి.లక్ష్మయ్య,
పిటీషనర్ తరపు న్యాయవాది,
గుంటూరు

సవరణ

ది.01.02.2025 న యిచ్చిన బహిరంగ ప్రకటనలో డోర్ నం.1-364 బదులుగా 1-346 గా చదవ వలెను.

తలశీల మధుసూదన రావు,
న్యాయవాది,
1-363/A, కొత్తపేట, మంగళగిరి
మొబైల్ నెం.9849957891

WANTED

ఉమ్మడి గుంటూరు జిల్లాలలో SE Circle పరిధిలో AP TRANSCO నందు పనిచేయుటకు High Skilled, Skilled, Gangmen, Security Guards అభ్యర్థులు కావలెను.

QUALIFICATIONS
High Skilled : Diploma EEE, ECE
Skilled : ITI Electricals, ECE
Gangmen : 10th Class, 132KV, 220KV, 400KV టవర్స్ ఎక్కగలిగే సామర్థ్యం కలిగి ఉండాలి.
Security Guards : 10th class మరియు శరీర దారుఢ్యం కలిగి ఉండవలెను.
OC అభ్యర్థులకు 60% Marks, Age : 18 to 35 years.
BC, SC, ST అభ్యర్థులకు 50% Marks, Age : 18 to 40 years.
ఆసక్తిగల అభ్యర్థులు 20 రోజులలోపు సంప్రదించ గలరు.

S.V. RAMANA REDDY
Ho. No. 87/508-5,
Sree Nagar Colony, B.camp.
KURNOOL. Pin. : 518002
99635 11234

IN THE COURT OF HON'BLE XXV ADDI..CHIEF JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
O.P.No. 1833 OF 2022

Between:
Smt. N. Venkata Ravamma
...Petitioner
AND
Mr. Rajesh Kumar and others
...Respondents

To:
1. Sri Alluri Vidya Sagar S/o Alluri China Guravaiah, Aged about: Major, Occ: Business, Rio. H.No. 7-27, Beside Church, Karempudi, Palnadu, AP-522415.
...Respondents No- 2

NOTICE

Please take notice that the Petitioner filed above case against Respondent No-2, and claiming compensation of Rs. 40,00,000/-. The above case stands posted to 21-02-2025 for your appearance. So, you are hereby directed to appear in the above case on 21-02-2025 at about 10.30 a.m. either in person or through an Advocate, failing which you will be set ex-parte.

(BY ORDER OF THE COURT)
P. RAMESH ADVOCATE
H.No.3-4-244/1, Flat No.302, III Floor, Hima Sai Kailash Apts., Adj.lane to Venkataramana Theatre, Kacheguda Station Road, Kachiguda, Hyderabad-27, T.S.

58 ఏళ్ల వయస్సులో ఈతల పోటీల్లో ప్రతిభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి చుక్క వెంకటేశ్వరరావు విజయవాడలో జరిగిన 25వ కృష్ణ రివర్ క్రాసింగ్ స్విమ్మింగ్ పోటీల్లో 58 ఏళ్ల వయసులో పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ చూపడమే కాక.. ప్రశంసాపత్రం, మెడల్ సాధించారు. ఈ నేపథ్యంలో సంఘ జిల్లా అధ్యక్షులు రామిరెడ్డి, ఇతర సభ్యులు ఆయనను అభినందించారు. కృష్ణా నదిని 32 నిమిషాల్లో ఈది మంచి ప్రతిభను కనబరిచారని పలువురు ఉద్యోగ నాయకులు ప్రశంసించారు. కార్యదర్శి వెంకటేశ్వర్లు, కె. శ్రీనివాసరావు రాజు, ప్రభాకర్ తదితరులు ఆయనను అభినందించారు.

సిఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్ మృతి

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని సొలస గ్రామానికి చెందిన సీఆర్పీఎఫ్ (2006 బ్యాచ్) కానిస్టేబుల్ దావల చిన మూర్తయ్య (40) మృతి చెందారు. ఒడిశాలో పనిచేస్తున్న ఆయన.. ఇటీవల స్వగ్రామం సొలస వచ్చారు. ఉదయం ఇంటి వద్ద కాలకృత్యాలు పూర్తయిన అనంతరం గుండెపోటుతో కుప్పకూలి మృతి చెందారు. అతనికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో చేనేత కార్మికులకు మోసం

ప్రజాశక్తి-సత్తెనపల్లి
కేంద్ర బడ్జెట్లో చేనేత కార్మికులను మోదీ ప్రభుత్వం మరోసారి మోసం చేసిందని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టా శివ దుర్గారావు, పల్నాడు జిల్లా కార్యదర్శి అనుముల వీరబ్రహ్మం సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వ్యవసాయం తర్వాత అధిక జనాభా కు ఉపాధి కల్పిస్తున్న చేనేత రంగంపై 45 లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో చేనేత కార్మికుల బతుకులు నానాటికీ దిగజారి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఉత్సాహభరితంగా ఎడ్ల పందాల పోటీలు

ప్రజాశక్తి - రెంటచింతల
కానుక మాత 175 వ తిరుణాల సందర్భంగా మండల కేంద్రమైన రెంటచింతల సెయింట్ జోసెఫ్ పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఎడ్ల పందాలు ఉత్సాహభరితంగా సాగుతున్నాయి. సోమవారం సీనియర్ విభాగంలో బండలాగుడు పోటీలు నిర్వహించారు. మొత్తం తొమ్మిది జతల ఎడ్లు పాల్గొనగా.. తెలంగాణ రాష్ట్రం హుజూర్ నగర్ చెందిన సురేందర్ రెడ్డి, నంద్యాల జిల్లా పెద్ద కొట్టాల కేశవరెడ్డి జత 2,400 అడుగుల దూరం లాగి మొదటి బహుమతి సాధించాయి. మేక కృష్ణమోహన్ (విజయవాడ), మక్కెన కోటేశ్వరరావు (ప్రకాశం) జత 2,165 అడుగుల దూరం లాగి రెండో బహుమతి, గుంటూరు జిల్లా తాడేపల్లి కుంచనపల్లికి చెందిన పులగం త్రిసజ్ఞారెడ్డి ఎడ్ల జత 2,140 అడుగుల దూరంలాగి మూడో బహుమతి దక్కించుకున్నాయి. కమిటీ సభ్యులు వైఎల్ మర్రెడ్డి, సుమంత్ రెడ్డి, అల్లం ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వినతుల పరిష్కారం వేగవంతం

- పెండింగ్‌లో ఉన్న అర్జీలను పరిష్కరించాలి
- అధికారులకు కలెక్టర్ అరుణ్‌బాబు ఆదేశం
- అర్జీదారులతో నేరుగా ఫోన్‌లో సంభాషణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇప్పటి వరకూ పెండింగ్‌లో ఉన్న అర్జీలు, రీ ఓపెన్ అర్జీలకు నాణ్యమైన పరిష్కారాలు చూపాలని కలెక్టర్ పి.అరుణ్‌బాబు అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయ్యే వరకూ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను రద్దు చేస్తున్నామని... నూతన అర్జీలను స్వీకరించడం లేదని చెప్పారు. ఈలోగా పెండింగ్‌లో ఉన్న అర్జీలపై దృష్టి సారించాలని సూచించారు. సోమవారం నరసరావుపేట కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక రీఓపెనింగ్ ఫిర్యాదులపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. 40 రీ ఓపెనింగ్ అర్జీలను వ్యక్తిగతంగా పరిశీలించారు. అర్జీదారులకు వ్యక్తిగతంగా ఫోన్ చేసి అధికారులు వ్యవహరించిన తీరు, సంతృప్తికరమైన పరిష్కారాలు అందాయా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరె, డీఆర్వో మురళి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

10 నుంచి జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం
ఈ నెల 10 నుంచి నిర్వహించనున్న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని ప్రభుత్వ లక్ష్యం మేరకు సక్రమంగా చేపట్టాలని కలెక్టర్ అరుణ్ బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను సంబంధిత అధికారులతో ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ.. అన్ని విద్యా సంస్థలకూ ఈ మాత్రలను పంపిణీ చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రవి మాట్లాడుతూ నులి

పురుగుల వల్ల రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, నీరసం, ఆందోళన, కడుపునొప్పి, వికారం, బరువు తగ్గడం వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని చెప్పారు. ఆల్బెండజోల్ మాత్రల ద్వారా నులి పురుగులను నివారించవచ్చని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో 1 నుంచి 19 ఏళ్ల వయసు గల ప్రతి ఒక్కరికీ నులి పురుగుల నివారణ మాత్రలను అందజేయాలన్నారు. 1 నుంచి 2 ఏళ్ల లోపు పిల్లలకు సగం మాత్ర వేయాలన్నారు. మాత్ర వేసిన అనంతరం ఎటువంటి అనారోగ్య లక్షణాలు కనిపించినా వెంటనే వైద్యాధికారులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే నోడల్ అధికారి స్వర్ణ రాజరాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలతో మిరపలో తెగుళ్ల నివారణ

ప్రజాశక్తి - వినుకొండ
ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మండలంలోని కొప్పుకొండ గ్రామంలో మిరప పంటలో తెగుళ్ళ, కీటకాల నివారణపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏరువాక కేంద్రం, నరసరావుపేట డాక్టర్ ఎం.నగేష్ హాజరయ్యారు. గ్రామంలోలో మిరప పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. వేరుకుళ్లు తెగులు, కాయకుళ్లు తెగులు/కొమ్మ ఎండు తెగులు, బ్యాక్టీరియల్ ఆకుమచ్చ తెగులు నివారణకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సస్యరక్షణ చర్యలను వివరించారు. మిరపలో తెల్ల నల్లి, తెల్ల దోమ, తామర పురుగు, వైరస్ తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. హెచ్‌వో నబీ రసూల్, డి.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

'వేల గొంతులు-లక్ష డప్పులు' విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి- మాచర్ల
ఈ నెల 7న హైదరాబాదులో తలపెట్టిన 'వేల గొంతులు-లక్ష డప్పులు' కార్యక్రమానికి మాచర్ల నియోజకవర్గం నుంచి వేలమంది తరలి రావాలని మండల ఇన్చార్జి మాచర్ల రూబెన్ మాదిగ పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ జరుగుతున్న తరుణంలో మాదిగలు సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో ముందుకెళ్లడానికి, మాదిగల ఐక్యమత్యాన్ని ఈ సమాజానికి చూపించడానికి ఇది ఒక మంచి వేదికగా తెలిపారు. స్థానిక మాదిగ పల్లెలో కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను సీనియర్ నాయకులు మాచర్ల డానియల్ మాదిగ, రూబేను మాదిగ ఆవిష్కరించారు. కార్యక్రమానికి మాచర్ల పట్టణ అధ్యక్షుడు బొల్లెద్దుల మరియా బాబు మాదిగ, మాచర్ల హరీష్, మాచర్ల పవన్, తీగల కోటి, శ్రీను, జ్యోతి, బుడిగ శేషు తదితరులు పాల్గొన్నారు.

8న విద్యార్థులకు చిత్రకళా పోటీలు

ప్రజాశక్తి - వినుకొండ

జెస్టిస్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో వినుకొండ నియోజకవర్గ స్థాయిలో బాలబాలికలకు చిత్రకళా పోటీలను ఈ నెల 8న వినుకొండ విష్ణుకుండిన నగర్ వాసవి హైస్కూల్‌లో నిర్వహించనున్నట్లు అకాడమీ డైరెక్టర్ ఒంగోలు బ్యూలా తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 5 నుంచి పదవ తరగతి వరకు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలలో చదువుతున్న బాలబాలికలకు ఓపెన్ చిత్రకళా పోటీలు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు ప్రపంచ శాంతి, దివంగత రాజకీయ నాయకుల, స్వాతంత్ర్య సమర యోధుల చిత్రాలు, సీనరీలు గీయవచని తెలిపారు. కలర్స్, కలర్ పెన్సిల్స్, ఛార్కోల్, పెన్సిల్, క్రేయాన్స్ ఉపయోగించి గీయవచ్చని సూచించారు. ఈ నెల 19వ తేదీన వినుకొండ వాసవి హైస్కూల్‌లో జరగబోయే చిత్ర కళా పండగ ఆర్ట్ ఎగ్జిబిషన్‌లో భాగంగా విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి రూ.2 వేలు, ద్వితీయ బహుమతి రూ.1,500, తృతీయ బహుమతి రూ.వెయ్యితోపాటు.. మెమొంటో, పది గోల్డ్ మెడల్స్, పది సిల్వర్ మెడల్స్, కన్సోలేషన్ బహుమతులు ఉంటాయని వివరించారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్స్ అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ 98484 69694 నంబరును సంప్రదించాలని ఆయన కోరారు.

ఆత్మరక్షణకు కరాటే దోహదం

ప్రజాశక్తి - వినుకొండ
గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో నియోజకవర్గ స్థాయిలో కరాటే బెల్ట్ టెస్టును జపాన్ షితోరియో కరాటే స్కూల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించారు. కరాటే మాస్టర్ ఖాజా మొహిద్దీన్ సమక్షంలో నిర్వహించిన ఈ బెల్ట్ టెస్ట్‌కు వివిధ పాఠశాలల నుంచి సుమారు 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అంతర్జాతీయ కరాటే క్రీడాకారుడు, రాష్ట్ర కరాటే అసోసియేషన్ జనరల్ సెక్రటరీ డి.ప్రభాకర్ ఎగ్జామినర్‌గా వ్యవహరించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపల్ లక్ష్మీ సునీత మాట్లాడుతూ కరాటే క్రీడా ప్రాచీనమైనదని, ఖర్చు లేనిదని తెలియజేశారు. ఇది సాధన చేసినట్లయితే ఆత్మ రక్షణకు

ఉపయోగపడుతుందని తెలియజేశారు.
ప్రస్తుత కాలంలో ఆడపిల్లలకు ఈ క్రీడా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. క్రీడా రంగంలో రాణించిన వారికి ఉద్యోగావకాశాలు త్వరగా లభిస్తాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ కరాటే క్రీడ సాధన చేయవలసిన అవసరం ఉందన్నారు. ఈ రంగంలో ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను ఆయన అభినందించారు. రాష్ట్ర కరాటే అసోసియేషన్ సెక్రటరీ ప్రభాకర్ మాట్లాడుతూ కరాటే క్రీడ పట్టణానికే పరిమితమై ఉండేదని, ప్రస్తుత రోజుల్లో వెనుకబడిన గ్రామీణ ప్రాంతాల్లో కూడా అభివృద్ధి చెందేలా చూస్తున్నామని తెలిపారు. స్వీయ రక్షణకు కరాటే ఉపయోగపడుతుందని చెప్పారు. మాస్టర్ షేక్ ఖాజా మొహిద్దీన్ మాట్లాడుతూ ఎల్లో, గ్రీన్, ఆరెంజ్, బ్రౌన్, బెల్ట్ టెస్టులు నిర్వహించామని తెలిపారు.

రచయిత కమలారామ్‌కు సత్కారం

ప్రజాశక్తి - వినుకొండ
ప్రముఖ రచయిత కమలారామ్‌కు విజయవాడ కళాక్షేత్రంలో ఘన సత్కారం జరిగింది. తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ సంస్థ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంత్యుత్సవాల సందర్భంగా తుమ్మలపల్లి కళా క్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణానికి చెందిన రచయిత, జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు, జాషువా సాంస్కృతిక సమాఖ్య సభ్యులైన కమలారామ్‌ను మాజీ మంత్రి మండలి బుద్ధ ప్రసాద్, తెలుగు వెలుగు అధ్యక్షులు రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్ బాబు, కార్యదర్శి నాగరాజు తదితరులు ఘనంగా సత్కరించారు. వివిధ రంగాల్లో చేసిన సేవలకుగానూ సంస్థ ఈ సత్కారం అందించింది.

అభివృద్ధికి కేటాయింపుల్లేని కేంద్ర బడ్జెట్

కాజాలో కేంద్ర బడ్జెట్ లేమిపై నిరసన

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్రరాష్ట్ర రాజధాని అభివృద్ధి కోసం రూపాయి కూడా కేటాయించకపోవడం సిగ్గుచేటు అని సిపిఎం ఆధ్వర్యంలో కాజా గ్రామంలో సోమవారం బి. కోటేశ్వరి, ఎస్ నిర్మల, ఇజఅచ్చమాంబ, బి.పేర్రెడ్డి, బి.శేషారత్నం నిరసన కార్యక్రమం చేపట్టారు.. ప్ల కార్డులు చేతపట్టి నిరసన తెలిపారు. వీరు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్లో తులుగుదేశం, బిజెపి, జనసేన పార్టీలు కూటమి ప్రభుత్వంగా ఉన్నప్పటికీ రాష్ట్రం విడిపోయిన దగ్గర నుండి ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం రూ.1500 కోట్లు మాత్రమే కేటాయించిందని ఈ తొమ్మిది సంవత్సరాలలో రాజధాని నిర్మాణానికి ఎటువంటి నిధులు కేటాయించలేదని అన్నారు. గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరు మీద ఆటలాడితే దానికి మద్దతునిస్తూ కోర్టుకి రాజధాని అంశం రాష్ట్ర ప్రభుత్వాలు చూసుకుంటాయని లెటర్ ఇచ్చిందని ఇప్పుడు చూడబోతే రాజధాని అభివృద్ధికి రూపాయి కూడా కేటాయించలేదని అన్నారు. 2024 ఎన్నికలలో ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధిని కోరుతూ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటానికి నా శక్తి నంత ధారపోశానని చెప్పిన జనసేన అధినేత పవన్కళ్యాణ్ బడ్జెట్ గురించి ఒక్కమాట ప్రస్తావించడం లేదన్నారు.

రేషన్ షాపుల ద్వారా అన్ని రకాల సరుకులు పంపిణీ చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - పెదనందిపాడు

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు అన్ని రకాల సరుకులు అందించాలని సిపిఎం పెదనందిపాడు మండల కార్య దర్శి దొప్పలపూడి రమేష్ బాబు డిమాండ్ చేశారు. పాలపర్రులో రేషన్ వాహనాల ద్వారా పేద ప్రజలకు అందించే సరుకులలో కొద్ది మందికే కందిపప్పు అందిం చడం జరుగుతుంది. పై నుంచే తగినన్ని అందించడం లేదని గట్టిగా అడిగిన వారికి సమాదానం చెబుతున్నారు. డీలర్లే వాహనం వెంట ఉండి సరుకులు పంపిణీ చేస్తున్నారు.ప్రభుత్వం ప్రజలకు అన్ని రకాల సరుకులు పంపిణీ పూర్తి స్తాయిలో చేయాలని రమేష్ బాబు కోరారు.

పురస్కారం అందుకున్న విజయ సారథి బాబు

విజయ సారథిబాబుకు వివేకానంద జాతీయ నంది పురస్కారం

ప్రజాశక్తి - తెనాలి

స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు 2025 భాగంగా తెలుగు వెలుగు నంది పురస్కారాల మహెూత్సవంలో తెనాలికి చెందిన రంగస్థల నటుడు, కవి , రచయిత కొప్పరాజు విజయ సారథి బాబుకు జాతీయ నంది పురస్కారం లభించింది. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం తెలుగు వెలుగు సాహితి వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కన్వీనర్ అద్దంకి నాగరాజు, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మండలి లక్ష్మణ్ బాబు, జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రంగిశెట్టి రమేష్, వల్లబోజు మోహన్ రావు చేతుల మీదుగా పురస్కారాన్ని అందించారు. కార్యక్రమంలో చైర్మన్ పోలో రాజకుమార్, కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ వి రాధిక, డాక్టర్ వంగాల శాంతి కష్ణ ఆచార్య, ఆళ్ళ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న అన్నపరెడ్డి కోటిరెడ్డి

లక్ష్యంతో విజయం సాధ్యం

లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ (316) అన్నపురెడ్డి కోటిరెడ్డి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

లక్ష్యాలను ఏర్పరచుకున్న ప్పుడే జీవితంలో విజయం సాధ్యమవుతుందని పాస్ట్ డిస్టిక్ గవర్నర్ (విజయవాడ 316) లయన్ అన్నపురెడ్డి కోటిరెడ్డి అన్నారు. సోమవారం ఎంటి ఎంసి పరిధిలోని పెనుమాక వందేమాతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యక్తిత్వ వికాస కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ బి. పూర్ణచంద్ర శేఖరరావు అధ్యక్ష తన జరిగింది. ఈ సందర్భంగా కోటిరెడ్డి మాట్లా డుతూ పదవ తరగతిలో ప్రతి విద్యార్థి నూటికి నూరు మార్కులు లక్ష్యంగా చదివి విజయం సాధించాలన్నారు. విద్యార్థులతో ఆయన మాట్లాడి వారి లక్ష్యాలను తెలుసు కున్నారు. కార్యక్రమంలో లయన్ టి.దుర్గా మల్లేశ్వరరావు, బొమ్మిశెట్టి కోటేశ్వరరావు, లయన్ కాకుమాను జోజప్ప, పాఠశాల ఉపాధ్యాయులు ఎస్.సత్య నారాయణ రాజు, సిహెచ్ రాధాకష్ణ పాల్గొన్నారు.

హత్యాచారానికి పాల్పడ్డవారిని కఠినంగా శిక్షించాలి : సిపిఎం

- ప్రభుత్వం రూ.20 లక్షల పరిహారమివ్వాలి
- బాధిత కుటుంబానికి పరామర్శ

రమణమ్మకు నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - పెదనందిపాడు

నందిపాడులోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా నివసిస్తున్న వద్దురాలిపై అత్యాచారానికి పాల్పడి హత్య చేసిన నేరస్తులకు చనిపోయేవరకు జీవిత ఖైదు విధించాలనీ, మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం రూ.20 లక్షలు ఇచ్చి ఆదుకోవాలని సిపిఎం పెదనందిపాడు మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం అత్యాచారానికి గురై హత్యకు గురైన ఇర్ల రమణమ్మ మృతదేహాన్ని సోమవారం రమేష్ బాబు, నాయకులు జంపని రామారావు సందర్శించి నివాళులర్పించారు.మృతురాలికి తమ సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. శనివారం రాత్రి మృతురాలిపై ఇద్దరు వ్యక్తులు అఘాయిత్యానికి పాల్పడ్డారని ఆమె కుమారులు తెలిపారు. రమణమ్మ కుటుంబం 30 సం.లు గా నల్లమడ వాగుకట్టపై పూరిగుడిసెల్లో నివశిస్తూ నరకయాతన అనుభవిస్తున్నారు. వర్షం పడితే గుడిసెల్లోకి నీరువస్తుంది. దోమల బెడతతో బెంబేలెత్తుతున్నారు. వీధి దీపాలు లేవు.రోడ్లుగాని, మురుగుకాల్వలు గానిలేవు. నీటి సౌకర్యం లేదు. వీరిని పట్టించుకునే వారు కరువయ్యారు. వీరి ఇబ్బందులను తెలుసుకుని సిపిఎం చేసిన సుదీర్ఘ పోరాటం కారణంగా గత ప్రభుత్వం నాగులపాడులో వీరికి ఇళ్ళ స్థలు కేటాయించింది. ఇప్పటికైనా అధికారులు స్పం దించి వాగుకట్ట ప్రజలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని తరమేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నెహ్రూ నికేతన్లో మాస్టర్ చెఫ్ పోటీలు

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక బోస్రోడ్ లోని నెహ్రూ నికేతన్ ఇంగ్లీష్ మీడి యం స్కూల్లో సోమవారం మాస్టర్ చెఫ్ పేరిట ఎల్కేజీ విద్యార్థుల తల్లులకు వంటల పోటీలు నిర్వహించారు. వారు ఉత్సాహంగా పాల్గొని జంక్ ఫుడ్, ఆరోగ్యకరమైన ఆహారానికి తేడాలు తెలియజేసే విధంగా వంటలు తయారు చేశారు. స్టాటర్స్, చాట్, బిర్యానీ, స్వీట్ చేసి విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందానికి రుచి చూపించారు. మహిళలతోపాటు ఓ విద్యార్థిని తండ్రి వచ్చి వంటలు పోటీ ల్లో పాల్గొన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గీతా కాంత్ పర్య వేక్షణలో జరిగిన వంటల పోటీలలో విజేతలను మేనేజింగ్ డైరెక్టర్ మురళి కాంత్ దాసరి ప్రకటించారు. పన్నీర్ టిక్కా వండిన కావ్య వెంకటేష్, మీల్ మేకర్ బిర్యాని చేసిన షబానా, వివిధ రకాల పండ్లతో హల్వా చేసిన ఎం.సాధన వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను గెలుచుకోగా, ఫ్రూట్ సలాడ్ చేసిన ఎం రాజేష్ కన్సోలేషన్ బహుమతిని గెలుచుకున్నారు. విజేతలకు నగదు బహు మతితో పాటు జ్ఞాపిక, నగదు ప్రోత్సాహం, పుష్పగుచ్చంతో అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యా ర్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విజేతలతో మురళి కాంత్, గీతా కాంత్

దీక్షల్లో పాల్గొన్న ఎసిపి కార్మికులు

62వ రోజుకు ఎసిసి కార్మికుల రిలే దీక్షలు

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

ఎసిసి కార్మికులు నష్టపరిహారం అందించాలని చేస్తున్న రిలే నిరాహార దీక్షలు సోమవారంతో 62వ రోజుకు చేరాయి. ఈ దీక్షలను ఏఐఎఫ్టియు నాయకులు కె ఆదినారాయణ, బూరగ అంకయ్య ప్రారంభించారు. ఈ దీక్షలలో ఎస్.కె. మాలిమ్, ఎస్.కె నసీమా, ఎస్.కె కమురున్నీసా, ఎం శివ కుమారి, తిరుమల శెట్టి కరుణశ్రీ కూర్చున్నారు. ఈ దీక్షలకు సంఘీభావంగా ఎం ఆశీర్వాదం, వి.శాస్త్రి, ఎస్ కే భాష, వై సుబ్బారావు, టి నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, ఎస్.కె ఆరిఫ్, ఎస్ కే సుభాని, ఇశ్రాయేలు, వై రమాదేవి, టి దుర్గా భవాని, ఈ సారమ్మ, సామ్రాజ్యం, లక్ష్మి, ఇమాంబి, రమణ, దర్శి మల్లేశ్వరి, ఎస్.కె నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

కుమార్ పుంప్స్ ఇండస్ట్రీలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం

శిబిరాన్ని ప్రారంభిస్తున్న సౌభాగ్యవాణి

రక్తదానం చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి - తెనాలిరూరల్

రక్తదానం చేయటంద్వారా పలువురికి ప్రాణదానం చెసినట్లే అని తెనాలి జిల్లా వైద్యశాల సూపరింటెండెంట్ టి.సౌభాగ్యవాణి అన్నారు. స్థానిక సుల్తానాబాద్ కుమార్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ కార్యాలయంలో నిర్వహించిన స్వ చ్ఛంద రక్తదాన శిబిరాన్ని సోమవారం ఆమె ప్రారం భించారు. కార్యక్రమంలో తెనాలి డిఎస్పి బి జనార్ధనరావు, తహశీల్దార్ కె వి గోపాలకష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం సతీమణి వసుందర పుట్టినరోజు సందర్భంగా సంస్థలో పని చేస్తున్న కార్మికులు స్వచ్ఛందంగా రక్త దానం చేశారు. తెనాలి జిల్లా వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త దాన శిబిరంలో ప్రభుత్వ వైద్యులు రాధ, సందీప్ రోని పరిశీలకులుగా వ్యవహరించారు. అనంతరం సౌభాగ్యవణి మాట్లాడుతూ అనేక శస్త్ర చికిత్సలు, వైద్య విధానాలకు రక్త మార్పిడి ఎంతో అవసరమని సౌభాగ్యవణి అన్నారు. రక్తదానం కారణంగా అనేక ప్రాణాలను కాపడవచ్చని అన్నారు. సామాజిక బాధ్యత కలిగిన ప్రముఖులు ప్రాణాలను కాపాడే రక్తదానం శిబిరాలను ఏర్పాటు చేయాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని తెనాలి డిఎస్పి బి జనార్ధన్ రావు అన్నారు. ఆ కోవలోకి చెందిన వ్యక్తుల్లో కొత్త సుబ్రహ్మణ్యం ముందు వరుసలో ఉంటారన్నారు. తాను ఏర్పరచిన సంస్థతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు నిర్వ హిస్తున్న కార్యకలాపాల్లో తమవంతు సహాయ సహకారాలు అందిస్తున్న కొత్త సుబ్రహ్మణ్యం అభినందనీయులని తహశీల్దార్ గోపాలకష్ణ అన్నారు. రక్తదానం చేయడమంటే ప్రాణాలు దానం చేయడమే అని కొత్తా సుబ్రహ్మణ్యం అన్నారు. కార్యక్రమంలో జి శేషగిరి రావు, కె శ్రీనివాస్, కె కష్ణకుమార్, కె హరికుమార్, కె శేషు, కుమార్ సంస్థ ప్రతినిధులు పాల్గున్నారు.

బాలకృష్ణ అభిమానుల సంబరాలు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డు ప్రకటించిన సందర్భంగా బాలకృష్ణ అసోసియేషన్ ప్రెసిడెంట్ గాజుల చెన్నయ్య ఆధ్వర్యంలో రామా టాకీస్ థియేటర్‌లో కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ.. రాజకీయంగా మూడు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించడంతోపాటు, 50 ఏళ్లపాటు సినీ రంగంలో సాటిలేని హీరోగా తెలుగు ప్రజల హదయాలలో నందమూరి బాలకృష్ణ నిలిచారన్నారు. మనసున్న నాయకుడని, బసవతారక క్యాన్సర్ వైద్యశాలను నడిపిస్తూ ఎందరో ప్రాణాలను నిలిపిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఆయన నటించిన వీర సింహారెడ్డి, నేలకొండ, భగవత్ కేసరి, ఢాకు మహరాజ్ వంటి వరుస సినిమా హిట్లతో సినిమాకు 100 కోట్లకు పైగా కలెక్షన్లు కురిపించిన హీరో అన్నారు. కార్యక్రమంలో రామా టాకీస్ థియేటర్ నిర్వాహకులు షేక్ జానీ, సీనియర్ నాయకులు షేక్ అన్వర్, అసోసియేషన్ సభ్యులు షేక్ అబ్దుల్లా, షేక్ ఫరీద్, పలస వెంకన్న బాబు, షేక్ ఖలీల్, షేక్ నాగూర్ వలి, గొడుగు శ్రీను, గురు లింగం, ఉప్పుతోళ్ల అంజి, విజయ్, బంగారి, నాగరాజు, మనికంఠ, షేక్ హుస్సేన్, షేక్ బాజీ, సైదా తదితరులు పాల్గొన్నారు.

7న పూర్వ విద్యార్థుల సమావేశం

ప్రజాశక్తి - రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలోని సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమావేశం ఈనెల 7న నిర్వహిస్తున్నట్లు కరస్పాండెంట్ ఫాదర్ పీటర్ పాపయ్య తెలిపారు 1949లో స్థాపించిన ఈ పాఠశాల వజ్రోత్సవ వేడుకల (75 సంవత్సరాలు)కు పూర్వ విద్యార్థులంతా ఉదయం 9 గంటల కల్లా హాజరుకావాలని ఆయన కోరారు.

కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి తీరని అన్యాయం..

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కేంద్ర బడ్జెట్‌లో మన రాష్ట్రానికి ప్రత్యేకంగా ఒక్క కేటాయింపు కూడా లేదని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. నరసరావుపేట పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు 150 అడుగులు ఉండాలని, అప్పుడే 194 టీఎంసీల నీటిని నిల్వ చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. 150 అడుగుల ఎత్తు ఉంటేనే ఉత్తరాంధ్రకు, రాయలసీమకు నీళ్ల తీసుకెళ్లడానికి అవకాశం ఉంటుందని.. ఆ దిశగా ప్రాజెక్ట్ డిజైన్ చేశారన్నారు. తాజాగా ప్రకటించిన బడ్జెట్‌లో పోలవరం ప్రాజెక్టు ఎత్తు 135 అడుగులకు కుదించారని, దీని వల్ల కేవలం ఈ ప్రాజెక్టు ఒక బ్యాలెన్స్ రిజర్వాయర్‌గా మాత్రమే మిగలబోతుందని ఎద్దేవా చేశారు. వాస్తవాలు కప్పిపుచ్చుకునేందుకే ప్రజలకు నిజాలు చెప్పడం లేదని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టుకు అంతకు ముందు ఇచ్చిన నిధులు పోగా ప్రస్తుతం రూ.12 వేల కోట్లు కేటాయించారన్నారు. 5 ఏళ్లలో 75 వేల మెడికల్ సీట్లు పెంచుతామని కేంద్ర ప్రభుత్వం ఓ వైపు చెబుతోంటే... మన రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలు వైసిపి హయాంలో వస్తే రాష్ట్రానికి మెడికల్ కళాశాలలే అవసరం లేదని గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రానికి లేఖ రాశారని గుర్తు చేశారు. ప్రైవేట్ యాజమాన్యాలకు పిపిపి పద్ధతిలో కళాశాలలు ఇస్తామని చెప్పడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రాష్ట్ర ప్రయోజనాల కోసం పనిచేయాలని హితవు పలికారు.

ఉన్నత పాఠశాలగా మార్పు చేయాలని వినతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలం మాచవరం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా మార్చాలని కోరుతూ సోమవారం గ్రామంలో అభిప్రాయ సేకరణ చేపట్టారు. పాఠశాల ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రుల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. తమ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి వరకు ఉందని.. 9,10వ తరగతులకు నరసరావుపేటలోని ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లాల్సి వస్తోందని వివరించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా మార్చి, ఆ రెండు తరగతులనూ ఇక్కడే నిర్వహించాలని

కోరారు. అనంతరం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రం వద్ద ఎంఈవో డి.బ్రహ్మేశ్వరరావుకు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ పి.అబ్రహం, గ్రామపెద్దలు యాంపాటి కోటిరెడ్డి, అంజిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'వైసిపి వల్లే అధ్వానంగా మేజర్ కాల్వలు'

ప్రజాశక్తి-పెదకూరపాడు

నాగార్జున సాగర్ నుంచి తాగు, సాగు జలాలు మోసుకొచ్చే అమరావతి మేజర్ కాలువ గత ఐదేళ్ల వైసీపీ నేతల విధ్వంసానికి రూపు కోల్పోయిందని టీడీపీ జిల్లా కార్యదర్శి ఆర్తిమళ్ల రమేష్ అన్నారు. తాగు, సాగునీరందక రైతులకు ఏటా కన్నీరే మిగిలిందని తెలిపారు. సోమవారం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావుతో కలసి అమరావతి మేజర్ పూడికతీత, కాలువ కట్టల బలోపేతం పనులను పరిశీలించారు. పూడికతీత పనులకు కేటాయించిన నిధులను గత వైసీపీ నేతలు పప్పు బెల్లంలా పంచుకున్నారని ఆరోపించారు. కాలువ కట్టలు చిట్టడివిని తలపిస్తున్నాయన్నారు. నాచు, తూడు, జనుము పెరిగి చివరి భూములకు నీరు అందని దుస్థితి దాపురించిందని చెప్పారు. రూపురేఖలు కోల్పోయిన మేజర్ కాల్వలకు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రత్యేక చొరవ తీసుకుని

మరమ్మతులు చేపడుతున్నారని తెలిపారు. మంగళవారం రాత్రికి సామర్థం మేరకు నీటి విడుదల చేపట్టి శివారు భూములకు సాగునీరందిస్తామన్నారు. లస్కర్ల ద్వారా నిత్యం పర్యవేక్షణ చేపట్టి ప్రతి ఎకరా తడిచే విధంగా ప్రత్యేక చొరవ తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మక్కెన సాగర్, రైతు నాయకుడు దాసరి రాంబాబు పాల్గొన్నారు.

రవికుమార్‌కు పురస్కారం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సత్తెనపల్లికి చెందిన రంగస్థలం నటుడు బెజగం రవికుమార్‌కు 'స్వామి వివేకానంద ఇండియన్ ఐ కాన్ పురస్కారం' లభించింది. ఎన్.టి.ఆర్ జిల్లా విజయవాడ తుమ్మల పల్లి క్షేత్రయ్య కళా క్షేత్రంలో ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, ఒడిశా, పాండిచేరి రాష్ట్రాల స్థాయిలో గ్రేటర్ వరంగల్ తెలుగు వెలుగు

సాహితీ వేదిక ఆధ్వర్యంలో వివేకానంద జయంత్యుత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడు రాష్ట్రాల స్థాయిలో వివిధ రంగాలలో ప్రావీణ్యం పొందిన వారికి స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్, నంది తదితర పురస్కారాలు ప్రదానం చేశారు. పురస్కార గ్రహీత రవికుమార్‌కు తలపాగా, శాలువా, జ్ఞాపిక, సన్మాన పత్రం అందజేశారు.

వైసిపి అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలి : మంత్రి గొట్టిపాటి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి అందరూ కృషి చేయాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలో సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం మంత్రి గొట్టిపాటి అధ్యక్షతన నిర్వహించారు. పల్నాడు జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కూటమి నేతలు పాల్గొన్నారు. వైసీపీ అసత్య

ప్రచారాలను నాయకులంతా సమర్థంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

ఘనంగా మహిళా వైద్యుల దినోత్సవం

ప్రజాశక్తి - క్రోసూరు

జాతీయ మహిళ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం పల్నాడు జిల్లా క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎలిజిబెత్ బ్లాక్‌వెల్ చిత్రపటానికి వైద్యులు ధనుష్, సిరిచందన పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ వైద్య రంగంలో తొలిగా మెడికల్ డిగ్రీ పొందిన మహిళ వైద్యురాలు ఎలిజిబెత్ బ్లాక్‌వెల్ అని గుర్తు చేశారు. ఆమె జయంతిని పురస్కరించుకొని జాతీయ మహిళా దినోత్సవం జరుపుకొంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్, కమ్యూనిటీ హెల్త్ అధికారి సాంబశివరావు, హెల్త్ సూపర్వైజర్ శివుడు, స్టాఫ్ నర్స్ అంజమ్మ, ఫార్మాసిస్ట్ సయ్యద్ ఫాతిమా, హెల్త్ అసిస్టెంట్ ప్రేమ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ నాగరాజు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - క్రోసూరు

క్రోసూరు మండల నూతన తహసీల్దార్‌గా వేముల వెంకట నాగరాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కారంపూడి, శావల్యాపురంల్లో డిప్యూటీ తహసీల్దార్‌గా పని చేసిన ఆయన.. ఉద్యోగోన్నతిపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రజలు సమస్యలపై నేరుగా తనను కలవచ్చని తెలిపారు. రేషన్ పంపిణీ సక్రమంగా చేపట్టాలని డీలర్లకు సూచించారు. కార్యక్రమంలో డిటి శ్రీనివాసరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటర్లు 830 మంది..

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పట్టభద్రుల ఓటర్ల సంఖ్య 830 మంది ఉన్నారని తహసీల్దారు ఎం.అర్జున్ నాయక్ తెలిపారు. ఈ నెల 27న ఎమ్మెల్సీ ఎన్నిక జరగనుంది. పోలింగ్ కేంద్రాన్ని వైఆర్ఎస్ హైస్కూల్లో ఏర్పాటు చేశామని తహసీల్దారు తెలిపారు.

8 నుంచి ఆరాధన బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ఈ నెల 8,9 తేదీలలో చత్రపతి కళా పరిషత్-సత్తెనపల్లి ఆధ్వర్యంలో ఫిరోజి రుషింద్రుల వారి 136వ వార్షిక ఆరాధన కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ మఠాధిపతి పులహరి భాను ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథులుగా సత్తెనపల్లి శాసనసభ్యులు, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ రానున్నట్లు పేర్కొన్నారు.

పిల్లలకు అక్షరాభ్యాసం

ప్రజాశక్తి- సత్తెనపల్లి రూరల్

వసంత పంచమి సందర్భంగా సత్తెనపల్లి పట్టణంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం వైభవంగా సాగింది. పట్టణంలోని సరస్వతి శిశు మందిర్, వేణుగోపాల స్వామి దేవాలయంలో సోమవారం అక్షరాభ్యాసాలు నిర్వహించారు. సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పిల్లలతో అక్షరాభ్యాసం చేయించారు. అన్ని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల్లోనూ సామూహిక అక్షరాభ్యాసాలు జరిగాయి.

కృష్ణవేణి స్కూల్‌లో..

మాచర్ల : పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. ముందుగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సరస్వతీ పూజ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు, యాజమాన్య ప్రతినిధులు రామకృష్ణ శ్రీధర్ గుప్తా, డాక్టర్ శివ, హరీష్ చంద్ర పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో స్కూల్ ఇన్చార్జిలు గౌరి, నాగజ్యోతి, శ్రీలక్ష్మీ రెడ్డి, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు అంజయ్య, నాయక్‌లు పాల్గొన్నారు.

చిలకలూరిపేట : పట్టణంలోని బ్రిలియంట్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. కార్యమానికి సంస్థ డైరెక్టర్ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు చేబ్రోలు శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ సాయికృష్ణ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు

చదువు పట్ల ఆసక్తి కలిగే విధంగా పెంచి ప్రోత్సహించాలన్నారు. అనంతరం సరస్వతీ దేవికి పూజలు చేసి పిల్లలకు అక్షరాభ్యాసం చేశారు. భగవద్గీత చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ గుడిపల్లి నాగభూషణం, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, వాసవి క్లబ్ శివ సుబ్రహ్మణ్యం, ఆడిటర్ వెంకట ప్రసాద్, రోటరీ క్లబ్ అధ్యక్షులు మోహన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో సరస్వతీదేవి విగ్రహం ఏర్పాటు

మాచర్ల : వసంత పంచమిని పురస్కరించుకొని పట్టణంలోని జిల్లా

పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సరస్వతీదేవి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఇదే ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న సాగి వెంకట శివనాగరాజు ఈ విగ్రహాన్ని సమకూర్చారు.

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
మంగళవారం 4 ఫిబ్రవరి 2025

10న నులిపురుగుల నివారణ కార్యక్రమం

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో ఈనెల 10వ తేదీన జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నులిపురుగుల నివారణ కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ మాట్లాడుతూ 1 నుండి 19 ఏళ్ల పిల్లలందరితో తప్పనిసరిగా నులిపురుగుల నివారణ కోసం 400 ఎంజి ఆల్బెండజోల్ బిళ్లలను చప్పరించి మింగించాలని అన్నారు. 1 నుండి 2 ఏళ్ల పిల్లలు

అరమాత్ర, రెండు నుండి 19 ఏళ్ల పిల్లలు పూర్తి మాత్ర మింగాలని తెలిపారు. పదో తేదీన మాత్రలు మించలేని పిల్లలను 17వ తేదీన మాపప్‌లో కవర్ అయ్యే విధంగా చూడాలన్నారు. మధ్యాహ్నం భోజనం తర్వాత గంట తేడాతో మాత్రలు ఇవ్వాలని, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి, డిసిహెచ్ఎస్ మజీద్ బేగం, ఆర్.బి.ఎస్.కె కో-ఆర్డినేటర్ డాక్టర్ రోహిణిరత్నశ్రీ, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎ.శ్రావణ్‌బాబు, డాక్టర్ సిహెచ్.రత్నమన్మోహన్, డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ దాసరి శ్రీనివాసులు, ఐసిడిఎస్ అధికారి విజయలక్ష్మి, డిఇఒ సి.వి.రేణుక పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న రమేష్

ఘనంగా అఖిలాండేశ్వరి అమ్మవారి వార్షికోత్సవం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి శ్రీ అఖిలాండేశ్వరి అమ్మవారి దేవస్థానంలో సోమవారం అమ్మవారి 17వ వార్షికోత్సవ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారిని విశేషంగా అలంకరించి శ్రీ చక్రపూజ, కుంకుమార్చన, సహస్రనామార్చన, పంచ హారతులు, మంత్రపుష్పం పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కాలారి సుబ్బారావు, వసంత దంపతులు, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మన్నేం రమేష్ బాబు, భక్త బృందం ప్రతినిధులు గడిపూడి వీరయ్య చౌదరి, టి.శ్రీనివాసరావు, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌పై నేడు విశ్లేషణ సభ

ప్రజాశక్తి-గుంటూరు

అవగాహన సంస్థ ఆధ్వర్యంలో స్థానిక అరండల్ పేట, 15/1, కుబేరా టవర్స్‌లోని సంస్థ కార్యాలయంలో కేంద్ర బడ్జెట్‌పై నేడు సాయంత్రం 6 గంటలకు విశ్లేషణ సభ నిర్వహిస్తున్నట్లు సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ఆర్థికవేత్త, మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ యలమంచిలి శివాజీ ప్రధాన విశ్లేషకులుగా పాల్గొంటారని, అలాగే హిందూ కాలేజి విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ అబ్బరాజు రాజశేఖర్, దుగ్గిరాల డిగ్రీ కాలేజీ పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ గింజుపల్లి సుధాకర్, విశ్రాంత అర్థశాస్త్ర శాఖోపన్యాసకులు చెవిరెడ్డి సుబ్బారెడ్డి పాల్గొని మాట్లాడతారన్నారు.

విజేతలను అభినందిస్తున్న అధికారులు

లంచాలిస్తున్న ప్రైవేట్ యూనివర్సిటీలపై చర్యలు తీసుకోవాలి : ఎఐఎస్ఎఫ్

ప్రజాశక్తి - ఎఎన్‌యు

నాక్ గ్రేడ్‌లు కోసం అధికారులకు లంచాలు ఇస్తూ పట్టుబడిన కేఎల్ యూనివర్సిటీకి డీమ్డ్ హెూదా తొలగించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యదర్శి రాధాకష్ణ మూర్తి కి గుంటూరు జిల్లా ఏఐఎస్ఎఫ్ నాయకులు మెమోరాండం అందచేశారు .ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బందారపు యశ్వంత్ రఘువీర్ మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో ఉన్న కె ఎల్ డీమ్డ్ యూనివర్సిటీ నందు సుమారుగా 10,000 మంది పైగా విద్యార్థులు వివిధ రకాల కోర్సులను అభ్యసిస్తున్నారు. కొన్ని రోజులు ముందు నాక్ గ్రేడ్ ల కోసం కమిటీ చైర్మన్ , మెంబర్ లకు లక్షలాది రూపాయలు ఎర చూపుతూ సిబిఐకి పట్టుబడింది. విద్యార్థుల భవిష్యత్తు దష్టిలో పెట్టుకుని కేల్ యూని వర్సిటీకి హెూదా తొలగించాలని కోరారు. రాష్ట్రంలో అనేక ప్రైవేట్ కళాశాలలు, మరియు యూనివర్సిటీలు నాక్ గ్రేడ్స్ కోసం ఇలా లంచాలు ఇస్తున్నారు అని వాపోయారు తక్షణమే వాటి పై కూడా కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి అమర్నాథ్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అధ్యక్షులు నాసరయ్య, రాజేష్, భాస్కర్ విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యాసరచనలో నారాకోడూరు జెడ్‌పి విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి - చేబ్రోలు

జిల్లాస్థాయిలో నారాకోడూరు విద్యార్థుల ప్రతిభ చూపారు. వ్యాసరచనలో యశస్విని ప్రథమ స్థానం సాధించారు. సోమవారం జిల్లా స్థాయిలో ట్రాఫిక్ రూల్స్ రోడ్డు భద్రత అంశం పై జరిగిన వ్యాసరచన పోటీలలో కె.యశస్విని ప్రథమ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. ఏడుకొండలు తెలిపారు. పాఠశాల నుండి పాల్గొన్న 8, 9 తరగతుల విద్యార్థులు కె. హారిక లహరి, కె భవ్య శ్రీ తృతీయ స్థానం సాధించారని తెలియజేశారు.జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు (16 జనవరి నుండి 15 ఫిబ్రవరి వరకు) సందర్భంగా ట్రాఫిక్ రూల్స్ రోడ్డు భద్రత అనే అంశం పై జిల్లా విద్యాశాఖాధికారి, ఆదేశాలు మేరకు, విద్యార్థులకు జిల్లాస్థాయిలో క్విజ్ వ్యాసరచన పోటీలు సోమవారం పరీక్షా భవన్ , ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, గుంటూరులో నిర్వహించటం జరిగిందని తెలిపారు. ప్రతిభ కనబరిచిన నారాకోడూరు విద్యార్థులను గుంటూరు కామన్ ఎగ్జామి నేషన్ బోర్డు

విజేతలను అభినందిస్తున్న అధికారులు

సెక్రటరీ ఆవుల తిరుమలేష్, ఉర్దూ డిఐఈ ఎండీ కాసిం పోటీల నిర్వాహకులు ప్రధానోపాధ్యాయులు మణికుమార్, శివకుమార్ విజేతులను అభినందించారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల కోసం పోరాడిన శివనాగేశ్వరరావు

శివ నాగేశ్వరరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బృందం

ప్రజాశక్తి తెనాలి

కార్మికుల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తి దేవి రెడ్డి శివ నాగేశ్వరరావు అని ఫ్రెండ్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు పి పోలేశ్వరరావు అన్నారు. ఇటీవల మృతి చెందిన పోస్టల్ శాఖ కార్మిక నేత శివ నాగేశ్వరరావు సంతాప సభ సోమవారం అసోసియేషన్ అధ్యక్షులు పోలేశ్వరరావు అధ్యక్షతన స్థానిక గాంధీనగర్ కార్యాలయంలో నిర్వహించారు. తొలుత శివ నాగేశ్వరరావు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇరు తెలుగు రాష్ట్రాలలో క్రెడిట్ సొసైటీ ద్వారా కార్మికుల శ్రేయస్సు కోరి శివ నాగేశ్వరరావు పని చేశారని పలువురు వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ములకా శివ సాంబిరెడ్డి, రైతు సంఘం కమిటీ సభ్యురాలు ఎం.శివ కుమారి, ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ నాయకులు యు సత్యనారాయణ, విశ్రాంత పోస్టల్ ఉద్యోగి వివి సుబ్బారావు, ఎన్.నర్సింగరావు, వై రమేష్ బాబు, పి సత్యనారాయణ, అంబటి సీతారామయ్య పాల్గొన్నారు.

సంఘీభావ ప్రదర్శన

ప్రజాశక్తి - ఎఎన్‌యు

హైదరాబాద్‌లో 7వ తేదీనజరిగే లక్షల డప్పులు, వేల గొంతులు కార్యక్రమానికి సంఘీభావంగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో విద్యార్థులు మాదిగ ఉద్యోగులు సోమవారం ప్రదర్శన చేశారు. మహాత్మగాంధీ విగ్రహం వద్ద నుండి డప్పులు మ్రోగించుకొంటూ ర్యాలీగా మెయిన్ గేట్ వద్దకు ప్రదర్శనగా వెళ్ళారు. లక్షల డప్పులు, వేల గొంతులు కార్యక్రమా నికి మాదిగ ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు వేలాదిగా తరలిరావాలని యమ్.ఆర్.పి. యస్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ కోరారు. ఆచార్య పి. రత్నాకర్, యూనివర్శిటి డి.ఇ. అప్పారావు సమక్షంలో లక్షల డప్పులు వేల గొంతులు పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నేలపాటి నాగేశ్వర రావు, నూతక్కి వెంకటేశ్వరరావు, డా.యన్.ప్రసన్నకుమార్, నంబూరు సాంబయ్య, కొలికపూడి కోటేశ్వరరావు, కోడూరు కనకరాజు, పిడతల అభిషేక్, వై. రాజేష్, వి. రాజకుమార్, కూచిపూడి సత్యం, యన్. రత్నకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

అసాధారణ ప్రేమగాధ 'ప్రేమ శిఖరం' పద్య నాటకం

ప్రజాశక్తి-గుంటూరు

వ్యక్తి ప్రేమ కంటే విశ్వజనీన ప్రేమ అజరామరంగా విరాజిల్లుతుందని సాహితీ భారతి, ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం అధ్యక్షురాలు డాక్టర్ చిల్లర భవానీదేవి అన్నారు. ఢమరుకం లలిత కళా సమితి ఆధ్వర్యంలో సాహిత్య బ్రహ్మ డాక్టర్ వివిఎల్ నరసింహారావు, ప్రముఖ రచయిత చిటిప్రోలు వెంకటరత్నం నాటకీకరణ గావించిన 'ప్రేమ శిఖరం' పద్య కావ్యం ఆవిష్కరణ సభ బందావన్ గార్డెన్స్, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం, అన్నమయ్య కళావేదిక పై నిర్వహించారు. ఈ సభకు లఘు చిత్రదర్శకులు గన్నే వాసుదేవరావు అధ్యక్షత వహించారు. డాక్టర్ భవానీదేవి గ్రంథావిష్కరణ చేసి, వెంకటరత్నం, జయప్రద దంపతులకు తొలి ప్రతి అందజేశారు. డాక్టర్ వి.నాగరాజ్యలక్ష్మి సమీక్ష చేశారు.అనంతరం చిరంజీవి గన్ని శాన్వితకు నాట్య

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న భవానీదేవి తదితరులు

మంజీర బిరుదు, చిత్రకళలో నైపుణ్యాలను ప్రదర్శించిన 20 మంది చిన్నారులకు యువ చిత్రరత్న పురస్కారాలు అందజేశారు. కార్యక్రమములో దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు చిటి పోతు మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు, డాక్టర్ మైలవరపు లలిత కుమారి, విఎన్ విద్యాసాగర్, చేగొండి సత్యనారాయణ మూర్తి, ఢమరుకం లలిత కళాసమితి వ్యవస్థాపకులు వి.మల్లికార్జునాచారి తదితరులు పాల్గొన్నారు.

జిజిహెచ్‌కు డస్ట్‌బిన్‌లు వితరణ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్) పరిశుభ్రతను దృష్టిలో పెట్టుకుని జింకానా సభ్యులు డాక్టర్ బాలభాస్కర్, డాక్టర్ హనుమంత్‌రావు వంద డస్ట్‌బిన్‌లను సోమవారం అందించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్‌వి రమణ, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుని కుటుంబానికి న్యాయం చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

నిరసన తెలియజేస్తున్న మృతుని కుటుంబీకులు, సిఐటియు

ఆర్టీసీ కాలనీలో గత నెల 19న ప్రమాదవ శాత్తూ మరణించిన పెయింట్ వర్కర్ బురదగుట్ల ప్రేమ్‌కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట సోమవారం నిరసన తెలిపారు. సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆర్టీసీ కాలనీ 4వ లైనులో మోజాల నరేష్ ఇంట్లో పెయింట్ పనులు చేస్తుండగా ప్రేమ్‌కుమార్ ప్రమాదవ శాత్తూ కిందపడి, తలకు బలమైన గాయమైందని చెప్పారు. జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న ఆయన 22వ తేదీన మృతి చెందాడని, ఆయనకు భార్య, ఒక కుమారుడు ఉన్నారని చెప్పారు. మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని బిల్డింగ్ యజమానిని, పెయింట్ మేస్త్రీ మురళి, కాంట్రాక్ట్ ఇంజనీరు మార్కండేయుల్ని ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోవట్లేదని, అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి ఎస్.కె.ఖాసింవలి, తూర్పు కమిటీ భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి దీవెనరావు, పశ్చిమ కమిటీ అధ్యక్షులు దొడ్డ కోటేశ్వరావు, సిఐటియు నాయకులు ఐ.బాబురావు, సాగర్, ఎం.ఝాన్సీ రాణి, బి.జయప్రద, కె.విజయమ్మ పాల్గొన్నారు.

వినియోగదార్లకు చేరువలో తెనాలి డబుల్ హార్స్ ఔట్‌లెట్స్

ప్రజాశక్తి - తెనాలి

ఆటోనగర్లో అవుట్ లెట్‌ను ప్రారంభిస్తున్న సిఎమ్‌డి

తెనాలి డబుల్ హార్స్ బ్రాండ్ అవుట్లెట్స్‌ను వినియోగదారులకు మరింత చేరువ చేస్తామని తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ సిఎమ్‌డి మునగాల మోహన శ్యామ్ ప్రసాద్ చెప్పారు. వ్యాపార విస్తరణలో భాగంగా తెనాలి ఆటోనగర్, అనంతపురం జిల్లా తాడిపత్రి, గన్నవరం ఎయిర్‌పోర్ట్ డిపార్చర్ బ్లాక్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన తెనాలి డబుల్ హార్స్ బ్రాండ్ అవుట్లెట్లను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్యామ్ పసాద్ మాట్లాడుతూ వ్యాపార ఉత్పత్తులను ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంచేలా కృషి చేస్తున్నట్లు చెప్పారు. నాణ్యమైన ఉత్పత్తులను వినియోగదారులకు నేరుగా చేర్చటమే లక్ష్యమన్నారు. అతి త్వరలో 'కంప్లీట్ కిచెన్ బాస్కెట్' అందుబాటులోకి తేనున్నామరని, ప్రతి ఇంటికీ అవసరమైన అన్ని ఉత్పత్తులు ఒకేచోట దొరికే విధంగా ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నామని ప్రకటించారు. కార్యక్రమంలో ఆటో నగర్ అసోసియేషన్ నాయకులు నాగేశ్వరరావు, వ్యాపార ప్రముఖులు పాల్గొన్నారు.

అప్పుడు నామినేషన్ పత్రాలనే చించేశారుగా..

- వైసిపి కౌన్సిలర్లును అడ్డుకున్న టిడిపి నాయకులు
- పిడుగురాళ్ల మున్సిపల్ వైస్‌చైర్మన్-2 ఎన్నిక నేటికి వాయిదా

కౌన్సిలర్లు, వారితోపాటు వచ్చిన వారిని నిలిపేసిన పోలీసులు, వైసిపి కౌన్సిలర్ నుండి పత్రాలు తీసుకుంటున్న టిడిపి నాయకుడు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

వైసిపి కౌన్సిలర్లను టిడిపికి చెందినవారు అడ్డుకోవడంతో సోమవారం జరగాల్సిన పిడుగురాళ్ల మున్సిపల్ వైస్‌చైర్మన్-2 ఎన్నిక మంగళవారానికి వాయిదా పడింది. వైస్‌చైర్మన్ అభ్యర్థి తొలుత ఉదయం 10 గంటల్లోపు ఫారం-బి లేదా ఫారం-ఎను రిటర్నింగ్ అధికారికి ఇవ్వాల్సి ఉంటుంది. 11 గంటలకు ఎన్నిక నిర్వహిస్తారు. అయితే నిర్ణీత సమయంలో ఎవరూ ఫారాలు ఇవ్వకపోవడంతో ఎన్నికను మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఆర్ఒ) అయిన ఆర్‌డిఒ మురళి ప్రకటించారు.

పట్టణంలో మెత్తం 33 వార్డులకుగాను గతంలో నిర్వహించిన ఎన్నికల్లో అన్ని స్థానాలనూ వైసిపి ఏకగ్రీవం చేసుకుంది. సార్వత్రిక ఎన్నికల సమయంలో కౌన్సిలర్ ఉన్నం ఆంజనేయులు టిడిపి పార్టీలో చేరారు. వైస్‌చైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఏడో వార్డు కౌన్సిలర్ కొమ్ము ముక్కంటి అనారోగ్య కారణాలతో చనిపోగా ఆ పదవికి సోమవారం ఎన్నిక నిర్వహణకు నిర్ణయించారు. ఈ పదవికి 15వ వార్డు కౌన్సిలర్ రేపాల రమాదేవిని ఎన్నుకునేందు వైసిపి కౌన్సిలర్లు కౌన్సిలర్లు తీర్మానించుకున్నారు. ఉదయం మున్సిపల్ కార్యాలయానికి వెళ్తుండగా పోలీసులు కొద్దిదూరంలోనే బారికేడ్లు పెట్టి కౌన్సిలర్లను మినహా మిగతావారిని ఆపేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద కౌన్సిలర్లను టిడిపి నాయకులు అడ్డుకుని ఎన్నిక జరగడానికి వీల్లేదని బయటే నిలిపేశారు. దీంతో ఇరుపక్షాలకు కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. స్థానిక ఎన్నికలప్పుడు తమ పార్టీ అభ్యర్థులను కనీసం నామినేషన్ కూడా వేయనీయకుండా అడ్డుకున్నారని, మహిళలనీ చూడకుండా వారి నామినేషన్ పత్రాలను చించేశారని టిడిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా చనిపోయిన వైస్ చైర్మన్ ఎస్సీ సామాజిక తరగతికి చెందిన వ్యక్తికాగా ఆ స్థానంలో ఓసీలను ఎలా ఎన్నుకుంటారని ప్రశ్నించారు. సమయం మించి పోయాక 11 గంటల తర్వాత వైసిపి కౌన్సిలర్లను కార్యాలయంలోకి అనుమతించారు. అయితే అప్పటికే సమయం మించిపోయిందని, ఎన్నికను మంగళవారం నిర్వహిస్తామని ఆర్ఒ చెప్పారు. అయితే తాము సమయానికే వచ్చామని, టిడిపి నాయకులు అడ్డుకోవడం వల్ల ఆసల్యమైందని వైసిపి కౌన్సిలర్లు చెప్పగా.. తాను చేసేదేమీ లేదని ఆర్ఒ స్పష్టం చేశారు. దీంతో వైసిపికి చెందిన 24 మంది కౌన్సిలర్లు తమ అంగీకా పత్రాలు, వైస్‌చైర్మన్ అభ్యర్థి ఫారం-బి, ఫారం-ఎ పత్రాలను ఆర్ఒకు అందజేశారు. ఎన్నికకు మంగళవారం హాజరవుతామని చెప్పారు.

ఎమ్మెల్యే ఆధ్వర్యంలోనే టిడిపి నాయకుల దౌర్జన్యం : మహేష్ రెడ్డి

వైసిపి కౌన్సిలర్లను అడ్డుకోవడంపై మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మండిపడ్డారు. స్థానిక వైసిపి కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడిన ఆయన.. ప్రజాస్వామ్యబద్ధంగా కనీసం ఓటైనా వేయనీయకుండా టిడిపి అడ్డుకుంటోందని, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలోనే టిడిపి నాయకులు ఈ దౌర్జన్యాలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికలను సజావుగా జరిగేలా చూడాల్సిన పోలీసులే కౌన్సిలర్లను అడ్డుకున్నా ఎన్నికల కమిషన్ చూస్తూ ఉండిపోయిందని అన్నారు. కేవలం ఒక వైస్‌చైర్మన్ పదవి కోసమే టిడిపి ఇంతగా దిగజారిపోయిందని ఎద్దేవ చేశారు. ప్రజలకిచ్చిన హామీలను విస్మరించి చిల్లర పనులు చేస్తున్నారని, వైసిపి లక్ష్యంగా దాడులు చేస్తున్నారని విమర్శించారు. తమ కౌన్సిలర్లు తప్పనిసరిగా ఎన్నికల్లో పాల్గొని తీరుతారని చెప్పారు.

ప్రజాస్వామ్యం గురించి వైసిపి మాట్లాడ్డం హాస్యాస్పదం : టిడిపి

అధికార మదంతో మున్సిపల్ ఎన్నికలను ఏకగ్రీవం చేసుకుని ఇప్పుడు ప్రజస్వామ్యం గురించి ఎమ్మెల్యే మాట్లాడ్డం హాస్యాస్పదంగా ఉందని కూటమి పార్టీల నాయకులు విమర్శించారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలకు ఖండనగా స్థానిక టిడిపి కార్యాలయంలో వారు మాట్లాడుతూ వైఎస్ చైర్మన్ పదవి గతంలో ఎస్సీలకు చెందిన వ్యక్తి కాగా ఇప్పుడు ఓసీలను ఎంపిక చేయడం ద్వారా ఎస్సీలంటే మహేష్‌రెడ్డికి ఎంత ప్రేమో అర్థమవుతోందన్నారు. సఖ్యత లేని వైసిపి కౌన్సిలర్లు పదవి కోసం తన్నుకుంటుంటే కూటమి ఏదో చేస్తోంద,ని విమర్శించడం సరికాదన్నారు. ఎమ్మెల్యే శ్రీనివాసరావుపై అనవసరపు వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు.

క్యాన్సర్‌పై చలపతి ఫార్మసీలో అవగాహన సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు : ప్రపంచ క్యాన్సర్ దినం సందర్భంగా లాంలోని చలపతి ఫార్మసీ కాలేజీలో సోమవారం 'రోజువారీ జీవితంలో క్యాన్సర్ నివారణ పద్ధతులు' అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. గుంటూరు ఇండియన్ డెంటల్ అసోసియేషన్, గుంటూరు అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్, ఐపిఎ- లామ్ లోకల్ బ్రాంచ్ సంయుక్తంగా ఈ సదస్సు నిర్వహించాయి. ఈ సందర్భంగా సిబార్ హెచ్ఒడి డాక్టర్ ఎ.సాయిశంకర్ మాట్లాడుతూ పొగ తాగడం, మద్యపానం, జంక్‌ఫుడ్, శారీరక చురుకుదనం లోపించడం, సుఖవ్యాధులు మొదలైన వాటి వలన క్యాన్సర్ సంభవిస్తుందని అన్నారు. గుంటూరు అమెరికన్ ఆంకాలజీ డిఎం డాక్టర్ బి.మీనుచంద్ర మాట్లాడుతూ సాధారణంగా ప్రపంచంలో లంగ్‌క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ బారిన ఎక్కువ మంది పడుతున్నారని చెప్పారు. క్యాన్సర్ రాకుండా ఉండేందుకు ప్రతిరోజూ అలవాట్లలో పాటించాల్సిన పద్ధతులను వివరించారు. తాజాపండ్లు, కూరగాయలు ఎక్కువగా తినాలని, చిరుధాన్యాలు, ఫైబర్ పుష్కలంగా ఉండే ఆహారం, ప్రాసెస్డ్ ఫుడ్, ఎక్కువ చక్కెర, ఉప్పు, కొవ్వు పదార్థాలు తగ్గించుకోవాలని సూచించారు. నీరు ఎక్కువగా తాగాలని, కనీసం 30 నిముషాలు వ్యాయామం చేయాలని అన్నారు. హెచ్‌పివి, హెపటైటిస్ బి వంటి వ్యాక్సిన్లు తీసుకోవటం మంచిదన్నారు. కార్యక్రమంలో గుంటూరు ఐడిఎ ప్రెసిడెంట్ డాక్టర్ సౌజన్య, సెక్రెటరీ ఎస్.ఆదిత్య, డాక్టర్ సుబ్బనాయుడు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు పాల్గొన్నారు.

ఆర్‌విఆర్ జెసి విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-గుంటూరు : ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థ యనలాగ్ పోర్ట్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తమ కళాశాలలో ముగ్గురు ఈసీఈ విద్యార్థులు రూ.4 లక్షల ప్యాకేజితో ఉద్యోగాలతోపాటు ఇంటర్న్‌షిప్ సమయంలో రూ.20వేలు స్టైఫండ్‌కు కూడా ఎంపికయ్యారని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని పేర్కొన్నారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థులు జి.మేఘన, బి.శ్రీనాధ్, ఎం.లక్ష్మిని వారు సోమవారం అభినందించారు. తమ కళాశాల విద్యార్థులను మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఎలక్ట్రానిక్స్ రంగంలో పరిశోధనలవైపు ప్రోత్సహించటం ద్వారానే బహుళజాతి కంపెనీల్లో సులభంగా ఉద్యోగాలు పొందగలుగుతున్నారని సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ ఫలితాల్లో చలమయ్య కాలేజి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక సంగడిగుంటలోని గుంటూరు చలమయ్య కర్పూరపు వెంకటనారాయణ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఇటీవల ఆచార్య నాగార్జునా విశ్వవిద్యాలయం విడుదల చేసిన డిగ్రీ మూడవ సెమిస్టర్ ఫలితాలలో అత్యంత ప్రతిభ కనబరిచినారని ప్రిన్సిపాల్ మహంకాళి శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం కళాశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బీ.కాం కంప్యూటర్స్‌లో 98 శాతం, బీఎస్సీ కంప్యూటర్స్‌లో 90 శాతం, బీసీఏలో 95 శాతం విద్యార్థులు మొదటి శ్రేణిలో ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల సెక్రెటరీ కర్పూరపు రామకృష్ణప్రభు, కళాశాల అధ్యక్షులు పచ్చిపులుసు రాఘవరావు పాల్గొని విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. 25 ఏళ్ల నుండి ఉత్తమమైన విద్యను అందించడం వల్ల ఈ కళాశాల విద్యార్థులు దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల మెంబర్ కర్పూరపు సూర్యనారాయణ, అధ్యాపకులు భవాని దుర్గ, చంద్రశేఖర్, రాజరాజేశ్వరి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీధర్, మధుసూదన్ పాల్గొన్నారు.

విద్యార్థినులను అభినందిస్తున్న రామకృష్ణ ప్రభు తదితరులు

విజ్ఞాన్స్ యూనివర్సిటీ సీఈవోగా డాక్టర్ కూరపాటి మేఘన

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ)గా డాక్టర్ కూరపాటి మేఘన సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రత్తయ్య మాట్లాడుతూ డాక్టర్ మేఘన గడిచిన 10 సంవత్సరాల నుంచి కంటి స్పెషలిస్ట్ డాక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ మంచి పేరు సాధించుకున్నారని, ఇక నుంచి విజ్ఞాన్స్ యూనివర్సిటీ సీఈవోగా తన బాధ్యతలను చక్కగా నిర్వహించి యూనివర్సిటీను మరింత ముందుకు తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. డాక్టర్ మేఘన మాట్లాడుతూ సీఈవోగా బాధ్యతలు స్వీకరించడం ద్వారా తనపై మరింత బాధ్యత పెరిగిందని, యూనివర్సిటీలోని అన్ని విభాగాలను సమన్వయం చేసుకుని సమర్థవంతంగా పనిచేయడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.